శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే
ప్రచురింపబడుచున్నది

సంపుటి : 1 అక్టోబరు 1997 సంచిక - 4



18-8-97న తిరుమల తిరుపతి దేవస్థానము వారు తిరుపతి అన్నమాచార్య కళామందిరమున "శ్రీ విఖనసాచార్య అవతరణోత్సవము" జరిపిన సన్నివేశము

శ్రీ వైఖానస పత్రిక

ఓం నమో నారాయణాయ
ఓం నమో భగవతే వాసుదేవాయ
శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే

ఈ మంత్ర రత్నములను అందఱూ స్మరించుచుండవలయును

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకళానిధి" దీవి శేషాచార్యులు

సంపాదకులు :
దీవి విభునసాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A. శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
వాడవల్లి జానకి రామానుజాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
సంవత్సర చందా	రూ. 70/-
విడి పత్రిక	రూ. 6/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

	పేజి
1. సంపాదకీయం	1
2. వేదమన్త్రః	3
3. సభలు - సమావేశములు	4
4. యజ్ఞములు ఆవశ్యకత	6
5. మహర్షి మరీచ్యాదుల తిరునక్షత్రము	9
6. ముంచుకొస్తున్న ప్రమాదము	11
7. ప్రభుత్వ ఆగమ పరీక్షలు - 1997	16
8. విజ్ఞప్తి	20
9. శ్రీ వైఖానస గ్రంథములు	23
10. శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవములు	26
11. తు[illegible]ర్థము	28
12. భాగవత పద్యగాధావళి	29

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రింగురోడ్డు - తిరుమల
చిత్తూరు జిల్లా - 517 504
ఫోన్ : 77282

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాజ్ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ - 520 003
ఫోన్ : 574243

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్"

సంపుటి 1 | అక్టోబరు '97 | సంచిక 4

సంపాదకీయం

దేవాలయ అర్చకులు ముఖ్యముగా మిరాసీ అర్చకుల పరిస్థితి అయోమయముగా యున్నది. 19-3-96వ తేది సుప్రీంకోర్టు తీర్పు ద్వారా అనువంశికముగా వచ్చుచున్న అర్చక వ్యవస్థ రద్దు చట్టబద్ధమయినది. ఆ సర్వీసు క్రింద వచ్చు ఆదాయము కూడా రద్దయినది.

9-5-97లో గల సుప్రీంకోర్టు తీర్పులో ప్రభుత్వము వారి వాదన ప్రకారము సెక్షను 154 క్రింద కొన్ని దేవాలయములను చట్టము పరిధిలో నుంచి తీసివేయుట అంగీకరించబడినది.

చిన్న చిన్న దేవాలయములలో అర్చకులకు భూములు లేక, ఒకవేళ వున్ననూ వాటిలో వచ్చు ఆదాయము చాలీచాలక చాలా యిబ్బంది పడుచున్నారు. వారికి జీతములు ఇచ్చు పద్ధతి వల్ల లాభదాయకముగా నుండి సుఖముగా జీవించగలరు. వారి అభిప్రాయము మంచి జీతము వస్తుందనే వున్నది.

భూములు గల దేవాలయములు మూడు తరగతులుగా విభజింపవచ్చును. ఎక్కువ ఆదాయము గలవి, మధ్యతరగతి ఆదాయము కలవి. తక్కువ ఆదాయము కలవిగా విభజింపవచ్చును. తక్కువ ఆదాయము కలవారు, జీవన వ్యయము భరించలేని వారు ఎక్కువ మంది యున్నారు. వారు జీతాలే నయమనుకుంటారు. ప్రభుత్వపరమైన జీతము అనగానే కనీసం 1500 రూ॥లు తక్కువ వుండదు. మధ్య తరగతి ఆదాయము కలవారు ఎటూ నిర్ణయం చేసుకోలేకుండా వున్నారు. అధిక ఆదాయంగల వాటిని యథాతథంగా కొనసాగించే ఆలోచన ప్రభుత్వమునకు కన్పించుటలేదు.

అధిక ఆదాయముగల 6(a) దేవాలయములలో ప్రభుత్వము పాత పద్ధతిని రద్దుచేసి చట్టము అమలులోనికి తెచ్చినది. యిదివఱకు ఉన్న అర్చకులు కైంకర్యము చేయుచున్ననూ వారికి యింతవరకు జీతబత్తెములు నిర్ణయించలేదు. దాదాపు 18 నెలలు కావస్తున్నది. శ్రీస్వామివారి కైంకర్యము వదలలేక అప్పులు చేసుకుంటూ కైంకర్యము చేస్తున్నారు. ఎండోమెంటు డిపార్టుమెంటు ఆలయ ఆదాయము పెరగటం చూసుకుంటోందేగాని అర్చకుల, అర్చక వగైరా కైంకర్యపరుల పరిస్థితిని చక్కబెట్టుటలేదు.

ఈ అనిశ్చిత పరిస్థితిపై పలు అర్చక సంఘాల వారు ప్రభుత్వములో ఏమి జరుగుచున్నదీ తెలుసుకుని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి.

సుప్రీంకోర్టు తీర్పులో అర్చక సంక్షేమము చూడవలెననియూ, అర్చకుడు పస్తులు పడుకుంటూ సర్వీసు చేయరాదనియూ భావించబడినది. అర్చక సంక్షేమ నిధి క్రింద జమ చేయబడు 70 కోట్ల రూపాయలపై వచ్చు వడ్డీని ఖర్చు చేయనున్నారు. ఇది జీతాల క్రింద పనిచేయు ఉద్యోగుల వరకే పరిమితమా లేక మినహాయించబడి అట్టడుగున నలిగిపోతున్న బీద అర్చకులకు కూడా అన్వయించునా తెలుసుకోవలసియున్నది. Sec 154 క్రింద మినహాయింపు ఇవ్వబడిన దేవాలయ అర్చకులకు సంక్షేమ కార్యక్రమములు వుండునా వుండవా ? Sec 6 (C) క్రింద వున్న కడు బీద అర్చకుల బాగోగులు చూడవలయును కదా. సుప్రీంకోర్టు తీర్పు అందరికీ అన్వయించేలా చూడాలి.

ప్రభుత్వమువారుగాని ఎండోమెంటు డిపార్టుమెంటువారుగాని ఆదాయము వచ్చే దేవాలయములు తీసుకుని ఆదాయము తక్కువగా నున్న దేవాలయాలపై సానుభూతి చూపుచూ మినహాయింపును ప్రకటించగల అవకాశములున్నవి. అర్చక సంఘాలవారు ఈ ఆలయములలోని బీద అర్చకుల బాగోగులను కూడా చూడవలసియున్నది.

Sec 76 క్రింద ఈనాము భూముల బదలీపై నిషేధము పెట్టినారు. కాని పెద్దింటి వెంకటమురళిరంగనాథదేశిక అయ్యంగారి కేసుపై సుప్రీంకోర్టులో ఈ సెక్షను మరియు సెక్షను 2 (22) న్యాయబద్ధముగా లేవని కొట్టివేసినారు. (A.I.R. 1996 S.C. 966 చూడుము). అట్టి పరిస్థితిలో అర్చకుల వద్దనున్న భూములను స్వాధీనము చేసుకొనలేరు. మిరాసీపోయినా ఈ భూములు అర్చకుల నుండి స్వాధీనము చేసుకోలేని పరిస్థితి వున్నదా లేదా అని న్యాయ నిపుణుల సలహా తీసుకుని అందరికీ తెలుపుట, అవసరమైయున్నది.

9-5-97 తీర్పు సందర్భముగా ప్రభుత్వము వారు ఆ అంశములను అమలుపరచుటలో అర్చక సంఘాలవారు అప్రమత్తతతో అర్చకుల భవిష్యత్తును కాపాడవలసియున్నదని మనవి చేయుచున్నాను.

D. వికనసాచార్యులు
సంపాదకుడు

వార్తలు :

సహస్ర కలశాభిషేకము

విజయవాడ, వేంకటేశ్వరపురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ది 12-9-97 నుండి 14-9-97 వరకు త్రయాహ్నిక దీక్షతో శ్రీ వైఖానస ఆగమానుసారముగా ఆశీత్యుత్తర సహస్ర కలశాభిషేకము జరిగినది. శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు గారు రెడ్డిపాలెం, శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులుగారు ద్వారకా తిరుమలవారు వారి వారి శిష్య బృందములతో ఆధ్వర్యము వహించిరి. శ్రీ వైఖానస మహామండలి విజయవాడ, శ్రీ వైఖానస యూత్ ఫోరం వారి సహకారములతో స్థానిక అర్చక బృందంవారు జయప్రదముగా అభిషేక కార్యక్రమమును జరిపించినారు.

వేద మన్త్రాః

1) పావకానః సరస్వతీ వాజేభి ర్వాజనీవతీ, యజ్ఞం వష్టు ధియావసు ః

భావము : పవిత్రురాలును, సర్వవిధ ఆహారములను (వాజమన్నం) యీయగల సామర్థ్యము గలదియు అయినట్టి సరస్వతీ దేవి యజ్ఞ కర్మల యందు యజమానులకు, పూజించునట్టి మనకు, సర్వవిధ హవిస్సులను. యజ్ఞములందు కావలసిన సర్వ విధ వస్తువులను యిచ్చుచూ మనచే బుద్ధితో యజ్ఞ కర్మలను పూర్తి చేయించుగాక.

2) చోదయిత్రీ సూనృతానం చేతం తీ సుమతీనాం ! యజ్ఞం దధే సరస్వతీ ॥

భావము : శోభన బుద్ధియుతులైనట్టియు, ఎల్లప్పుడు సత్యవాక్యములనే పలుకు చుండునట్టియు, యజ్ఞరూప అనుష్ఠానములు చేయునట్టి వారలను మంచి బుద్ధులచే ప్రేరేపించి తదీయానుష్ఠా నములను సక్రమముగా చేయించునట్టి ఆ సరస్వతీ దేవి మనము చేయు యీ పూజాదిరూపమైన యజ్ఞమును మనచే సక్రమముగా చేయించుగాక.

N.B. : దేవతలు ఎవరిని రక్షింప నిశ్చయింతురో వారికి మంచి బుద్ధుల నిచ్చి బోధన (ప్రేరేపణ) చేయుదురు.

భృగు మహర్షి ఈ మంత్రములతో సరస్వతీ దేవి ఆవాహనము నుంచి అర్చనాంతము అన్ని ఉపచారములకు చెప్పవలెనని శాసించిరి.

వార్తలు

27-7-97వ తేదీన ఆంధ్రప్రదేశ్ శ్రీ వైఖానస మహామండలి, హైదరాబాదు వారి అనుబంధ సంస్థగా శ్రీ వైఖానస యువజన మండలి ఆవిర్భవించినది. దానికి కార్యవర్గ సభ్యులుగా ఈ దిగువ వారిని ఎన్నుకున్నారు.

గౌరవ సలహాదారులు	- 1. D. తాండవకృష్ణమూర్తి
	2. R. భరతాచార్యులు
అధ్యక్షులు	- G. శ్రీనివాసాచార్యులు
ఉపాధ్యక్షులు	- 1. S. శ్రావణకుమార్
	2. N. V. మోహనరంగాచార్యులు
ప్రధాన కార్యదర్శి	- R. మురళీకృష్ణ
సంయుక్త కార్యదర్శులు	- 1. D. M. V. శేషుమాధవబాబు
	2. A. కృష్ణప్రసాద్
కోశాధికారి	- G. అనంతరామన్
కార్యవర్గ సభ్యులు	- 9 మంది
మహామండలి ప్రతినిధులు	- యిద్దరు

సభలు - సమావేశములు

శ్రీ వైఖానస, దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల

కార్యవర్గ, సర్వసభ్య సమావేశములు

17-9-97 తిరుమలలో జరిగినవి.

తీర్మానములు

ఈనాటి సభకు శ్రీ T. రామాచార్యులుగారు అధ్యక్షస్థానమలంకరించినారు.

1. కీ॥శే॥ శ్రీ అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులు గారు విజయవాడ వారిఅకాలమరణమునకు సంతాపమును తెలుపుచూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుచూ తీర్మానించడమైనది.

2. శ్రీ విఖనస ట్రస్టువారు నిర్వహించదలచుకున్న పాఠశాలకుగాను గురుకుల శ్రీ విఖనసాశ్రమము పై అంతస్థులోగల రెండు రూములు, దాని ముందు గల ఖాళీ జాగాను ఉచితముగా యిచ్చి వైఖానసాగమ తరగతులు వగైరా వారి ఖర్చుతో వారి విద్యా పీఠము ద్వారా జరిపించుటకు అంగీకరించుచూ ఏకగ్రీవముగా తీర్మానించటమైనది. ఆ రూములు వగైరాలకు కరెంటు చార్జీలు, నీరు శానిటరీ సౌకర్యములు వాటి ఖర్చులు ఈ సభవారే భరించి ఉచితముగా యిచ్చుటకు తీర్మానించటమైనది.

3. అర్చక వృత్తిలో యున్న వారికి, ఉద్యోగస్థులకూ, యితర వృత్తిలో యున్న వారికి శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్తములను గురించి తెలియచేయుట చాల అవసరము. ఆయా ప్రాంతములలో వారికి ఒక రోజు పునశ్చరణ తరగతులు నిర్వహించుటకు ఆమోదించటమైనది.

   పండితులకు, ఉపన్యాసకులకు ఆయా తరగతులు నిర్వహించిన రోజున రానుపోను చార్జీలు మాత్రము సభవారు భరించుటకు అంగీకరించటమైనది.

   ఆయా జిల్లాలలో గల SVDSV సభ సభ్యులు ఈ కార్యక్రమును పర్యవేక్షించవలసిందిగా కోరటమైనది.

   శ్రీ దీవి వెంకట రామాచార్యులుగారు, గుంటూరు మరియు శ్రీ N. విఖనస భట్టాచార్యులుగారు నల్లూరు వారు 16 పేజీలలో ఒక hand book ను తయారుచేసి సభ శక్రటరీ గారికి పంపునట్లు తీర్మానించటమైనది.

5. నూతన జీవిత సభ్యుల దరఖాస్తులను పరిశీలించి ఆమోదించటమైనది.

6. T.T. దేవస్థానము వారు వైఖాసాగమ గ్రంథ ముద్రణకు sanction చేసినందులకు వారికి కృతజ్ఞతలు తెలుపుచూ తీర్మానించటమైనది.

7. శ్రీ విఖనసాచార్యుల వారి అవతరణోత్సవము T. T. దేవస్థానం వారు జరిపించి నందులకు వారికి కృతజ్ఞతలు తెలుపుచూ తీర్మానించటమైనది.

8. శ్రీ విఖనసాచార్యులవారు, మరీచి, భృగు, అత్రి, కశ్యపుల, తైలవర్ణ చిత్రములు వ్రాయించుటకు తీర్మానించటమైనది.
9. 17-9-97 తేది జరిగిన పత్రిక సంపాదకవర్గ సమావేశములోని తీర్మానములు పరిశీలించి ఈ దిగువ వాటిని ఆమోదించటమైనది.

A) శ్రీ వైఖానస పత్రిక నిర్వహణపై చాల మంది అమూల్యమైన అభిప్రాయములిచ్చినారు. పత్రికలో వైఖానసశాస్త్రము, వైఖానస ఆగమము, వైఖానస దేవాలయములు, వైఖానస గ్రంథ పరిచయము వైఖానసులలోని విశిష్ట వ్యక్తుల పరిచయము వగైరా వైఖానసులకు సంబంధపడినదే వుండవలయునని ఏకగ్రీవముగా తీర్మానించటమైనది.

b) పత్రికను పాపులారిటీ కంటె standard maintain చేయుట అవసరము. చందాదారులు ఎక్కువగా చేరటం మంచిదే. బలవంతముగా చందాలు కట్టించనవసరము లేదు.

c) కీర్తిశేషులైన వైఖానసులలో శ్రేష్టులను విద్య, వైద్య శాస్త్రాది రంగములలో విశిష్టులైన వారి ఫోటో, జీవిత చరిత్రలు ఒక పుటలో ముందుగా ప్రచురించుట. ఒక సంవత్సర కాలమునకు Programmes ఈ విధముగా యుండును.

శ్రీ శ్రీనివాసముఖి
శ్రీ ఇలత్తూరు సుందరరాజ భట్టాచార్య
శ్రీ నృసింహ వాజపేయి
శ్రీ శ్రీవైనతేయ భట్టాచార్య
శ్రీ నాచ్చియార్ కోవిల్ కృష్ణభట్టాచార్య , మరియు
1) వైయ్యాకరణ పంచానన, పండిత R. పార్థసారధి భట్టాచార్యులు, తిరుపతి
2) పండిత R. B. శ్రీనివాసాచార్యులు, ఆకులమన్నాడు
3) పండిత దీవి గోపాలాచార్యులు, మద్రాసు
4) పండిత దేవయజనం వెంకట రామాచార్యులు, ఈపూరు
5) పండిత ఉ. చ. భట్టాచార్యులు, కాకులపాడు
6) భిషగ్రాజ దీవి వేంకట నృసింహాచార్యులు, నల్లూరు
7) తర్కవేదాన్త మహావిద్వాన్ పండిత వేదాంతం జగన్నాధాచార్యులు, అప్పికట్ల
8) బాలకళానిధి దీవి శేషాచార్యులు, ఈగావారిపాలెం
9) బిషగ్వర దీవి రంగాచార్యులు, ఈగావారిపాలెం
10) పండిత నారాయణం రామానుజాచార్యులు, ఉల్లిపాలెం
11) డా॥ P. R. హరి, కాకినాడ
12) డా॥ చక్రవర్తుల నరసింహాచార్యులు, విజయవాడ

d) సందేహాలు - సమాధానములు. శిక్షిక క్రింద ప్రశ్నలు వైఖానస శాస్త్రము ధర్మశాస్త్రములకు సంబంధించినవిగా మాత్రమే వుండవలెను. ఆ ప్రశ్నలు editorial board వారు select చేయగల అధికారముండును. ప్రశ్నవేయు వారు పత్రిక చందాదారులుగా వుండవలెను. వారి చందా నెంబరు అడ్రసు వ్రాయవలెను.

కార్యదర్శి

శ్రీలక్ష్మీహయగ్రీవాయనమః

యజ్ఞముల ఆవశ్యకత

"యజ్ఞో వై విష్ణుః" (శ్రుతి)

పరాశరం రామకృష్ణమాచార్య పాకయాజి
కుమ్మమూరు - (వయా) వుయ్యూరు
పిన్ - 521 165. కృష్ణాజిల్లా

"ఇజ్యంతే దేవా ఏభిరితి యజ్ఞాః" (నృ. వా. భా.) దేవతలు ఈ మంత్రములచేతను, ఈ క్రియల చేతను పూజింపబడుటచే వీనికి యజ్ఞములు అని పేరు వచ్చెను.

యజ్ఞములు నిత్యములు, నైమిత్తికములు, కామ్యములు అని మూడు రకములు. వీనిలో పంచమహా యజ్ఞములు ప్రతిరోజు చేయవలసియున్నది. పాక యజ్ఞములు ప్రతి సంవత్సరము ఆయా తిథులయందు తప్పక ఆచరించవలెను. అందువలన పంచ మహాయజ్ఞములను పాక యజ్ఞములను నిత్య యజ్ఞములుగా పేర్కొనిరి. హవిర్యజ్ఞములు, సోమయజ్ఞములు ఒక్కసారి చేసిన చాలును. జీవితములో ఒక్కసారియైనను చేయవలసిన అవసరమున్నది. కావున ఇది నైమిత్తికములు. యజమాని కోర్కెలు తీర్చుకొనుటకు అనగా రాజ్య విస్తరణ కొరకు అశ్వమేధయాగం, సంతతి కొరకు పుత్రకామేష్టి, అలాగే రాజసూయం, పౌండరీకం మొదలైన వన్నియు కామ్యములు. విఖనోముని మానవుని శరీరము పవిత్రత నొంది మోక్షము సిద్ధించుకొరకు (40) నలుబది సంస్కారములు చెప్పిరి. వానిలో (18) పద్దెనిమిది శారీర సంస్కారములు. (22) ఇరువది రెండు యజ్ఞ సంస్కారములు, మొత్తము తప్పనిసరిగా చేయవలయునని శాస్త్ర నిర్ణయము.

5వ తరగతి, 7వ తరగతి, 10వ తరగతి, ఇంటర్‌మీడియేట్, B.A., M.A., మొదలైన ఉన్నత స్థాయి విద్యలకు పెరిగిన కొలది ఒక్కొక్క గుర్తింపు లభించినట్లు నిషేకాది వివాహంత శారీర సంస్కారములు, పంచమహా యజ్ఞాది సోమయజ్ఞాంత యజ్ఞ సంస్కారములు చేయబడిన వారికి కూడా విఖనసముని కొన్ని గుర్తింపు పట్టాలు నిర్ణయించినారు.

నిషేకము, ఋతుసంగమనము. గర్భాధానము, పుంసవనము,.సీమంతము, విష్ణుబలి అను ఆరు గర్భ సంస్కారములచే సంస్కరింపబడిన బ్రాహ్మణస్త్రీయందు బ్రాహ్మణుని వలన జన్మించిన పుత్రుడు "మాత్రః" అనబడును.

జాతకర్మ, ఉత్థానము, నామకరణము, అన్నప్రాశన, ప్రవాసాగమనము, పిండవర్ధనం, చౌళం, ఉపనయన సంస్కారములు కూడా చేయబడి సావిత్రీమంత్రము జపము చేయువాడు "బ్రాహ్మణః" అనబడును.

వేదోపాకర్మ చేసికొని ప్రాజాపత్యాది వేద వ్రతములను ఆచరించి వేదవేదాంగములను అభ్యసించి సమావర్తనము చేసికొని వివాహ సంస్కారము పూర్తియైనచో "సంస్కృతః" అనబడును.

నిత్యము పంచమహాయజ్ఞముల నాచరించుచు, స్థాలీపాకయజ్ఞం, ఆగ్రయణ యజ్ఞం, అష్టకాయజ్ఞం, పిండపితృయజ్ఞం, మాసిశ్రాద్ధ యజ్ఞం, చైత్రీ యజ్ఞం, ఆశ్వయుజీ యజ్ఞం. ఈ ఏడు పాకయజ్ఞములు కూడా చేసినచో "**శ్రోత్రియుఃు**" అనబడును. వీరిని "పాకయాజ" అని పిలుచుట కూడా జరుగుచున్నది.

నిత్యము వేదాధ్యయనము చేయుచు ధార్యాగ్నిగా కూడా యున్నచో "**అహితాగ్నిుఃు**' అనబడును.

అగ్న్యాధేయ యజ్ఞము, అగ్నిహోత్ర యజ్ఞం, దర్శపూర్ణమాస యజ్ఞము, ఆగ్రయణేష్టి యజ్ఞము, చాతుర్మాస్య యజ్ఞము,నిరూఢ పశుబంధ యజ్ఞము, సౌత్రామణి యజ్ఞము, ఈ ఏడు హవిర్యజ్ఞములు కూడా పూర్తిచేసినచో "**అనూచానుఃు**" అనబడును. వీరినే హవిర్యాజి అని పిలుచుచుందురు.

అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, ఉక్థ్యము, షోడశి, వాజపేయము,. అతిరాత్రము, అప్తోర్యామము, ఈ ఏడు సోమ యజ్ఞములు కూడా పూర్తిచేసినచో "**భ్రూణుఃు**" అనబడును. వీరిని సోమయాజి అని కూడా పిలుచుచుందురు.

ఈ నలుబది సంస్కారములు చేయబడి స్నాన, శౌచ, స్వాధ్యాయ తపో దాన ఇజ్యా ఉపవాస ఉపస్థ నిగ్రహ వ్రత మౌనము లనెడి పది నియమములును, సత్య, అన్నశంసా, ఆర్జవ, క్షమా, దమ, ప్రీతి, ప్రసాద, మార్దవ, అహింసా, మాధుర్యము లనెడి పదియమములను ఆచరించువాడు "**ఋషికల్పుఃు**" అనబడును. నాలుగు వేదములను, ఆరు వేదాంగములను అధ్యయనము చేయుచు, చేయించుచు ఆధ్యాత్మిక చింతనచే యోగమును ఆచరించుచున్నచో "**ఋషి**" అనబడును. పూర్వము చెప్పబడిన సంస్కారములు పూర్తిచేసి ఋషియై నారాయణుడే సర్వముగా భావించుచు ద్వంద్వాతీతుడై యున్నచో "**మునిుఃు**" అనబడును. వైఖానసులకు ఆది గురువైన విఖనసుడు అట్టి స్థానమును అలంకరించుటవలననే విఖనోమునిగా పరిగణించబడినాడు. మిగిలిన వారు ఋషులుగా మాత్రమే పరిగణించబడుట గ్రహించదగిన విషయము.

"మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుుఃు"' (మనుస్మృతి) పంచమహా యజ్ఞములు, సప్తపాక యజ్ఞములు, సప్త హవిర్యజ్ఞములు, సప్త సోమయజ్ఞములు చేయుట వలన ఈ శరీరము సంస్కరింపబడి పవిత్రత నొంది పరమాత్మతో సాయుజ్య మోక్షము పొందు అర్హత కల్గును. యజ్ఞము అనగానే ప్రతి వానికి చాల భయము. చాల ధనము ఖర్చు అగునని, మనము చేయుటకు సాధ్యము కాదని, హింసతో కూడినవి కనుక యజ్ఞములు చేయరాదని ప్రతి ఒక్కరు భయపడి వారు చేయక ఇతరుల చేత చేయించక యజ్ఞములు పూర్తిగా మరచి పోవుస్థితికి దిగజారిపోయినారు. యజ్ఞములు స్వర్గాది సౌఖ్యముల కొరకే గావున అందరు చేయరాదనియు వాటి కొరకు శ్రమ చేయవలసని అవసరము లేదని చాల మంది పెద్దలు

చెప్పుచున్నారు. వీరు ఈ విధముగా చెప్పటకు కొంత స్వార్థము లేకపోలేదు. డబ్బు సంపాదనయే ముఖ్యముగా భావించి నిత్యోపాసన చేయు కాలమును కూడా వృథా చేయక ధన సముపార్జనకు వినియోగించు మహానుభావులు ఇతరులు చేయుట సహించలేక తాచెడ్డకోతి వనమెల్ల చెరచినట్లు ఇతరులను కూడా చేయనీయక మానుటకు చక్కని సలహాలిచ్చుట మన దురదృష్టము. భగవంతుడైన శ్రీకృష్ణుడు యజ్ఞములు మానరాదని ఆజ్ఞాపించినాడు. "యజ్ఞ దాన తపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్। యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణాం" (గీత - 18 అ - 5 శ్లో) యజ్ఞములు, దానములు, తపములు మానవుని పవిత్రము చేసి పరమాత్మతో సాయుజ్య మోక్షము పొందుటకు తగిన అర్హతను కల్గించును. కావున ఎంత జ్ఞానియైనను వీటిని వదలరాదు. అన్నము వలన భూతజాలమంతయు ఉత్పన్నమగుచున్నది. వర్షము వలన అన్నము లభించును. వర్షము కురియుటకు యజ్ఞము కారణము. కర్మకాండ యజ్ఞముల కాధారము. వేదము కర్మకాండను ఆదేశించును. వేదము పరబ్రహ్మము నుండి వెలువడినది. కావున నిత్యము చేయబడు యజ్ఞక్రియలయందు సర్వ వ్యాపకుడగు పరమాత్మ సుప్రతిష్టితుడై యున్నాడు. (గీత. 3 అ 14, 15 శ్లో) పెద్దలు శ్రేష్టులైన వారు ఏమి ఆచరింతురో సామాన్యులందరు అదే ఆచరించుటకు ప్రయత్నించి చేయుదురు. కావున ఎంత జ్ఞానియైనను తప్పక కర్మ నాచరించవలెనని (గీత. 3 అ. 21 శ్లో) శ్రీకృష్ణుడు చెప్పి శాసించినాడు. యజ్ఞములు చేయ సంకల్పము కల్గినచో యజ్ఞములు చేయుట కష్ట సాధ్యము కాదు. చాల సులభ సాధ్యము. యజ్ఞములకు వైదికముగా అగు ఖర్చు ప్రస్తుతము మనము వివాహాది వేడుకలకగు ఖర్చులో చాలా తక్కువ. ఒక వివాహము చేయుటకు చేయు ఆడంబరముల ఖర్చు పాకయజ్ఞములు మొత్తము చేయుటకు సరిపోవును. అనవసర ఖర్చులు లేక అవసరమైన వానితో చేసినచో ధన విషయమున అందరకు సాధ్యమేయగును. హింస విషయమై కొందరు జీవహింస చెప్పినను, విఖనోముని మాత్రము వాని ప్రతినిధులుగా పిండి మొదలైన పదార్థములచే హోమము చెప్పి అహింసా మార్గముగానే యజ్ఞఫలమును పొందుటకు అవకాశమిచ్చిరి. "మధు ధామ్నో శ్చోదనాయాం తోయ పిష్టా ప్రతినిధీ గృహ్ణీయాత్. (2 ప్ర - 17 ఖం - 141 సూ) యస్మాత్ "ఆపోవై సర్వా దేవాతా స్సర్వార్థసాధకా" ఇతి వేద్యర్థం సంభారార్థం పృథివీ వన స్పతయః పశ్వర్థ మోషధయ ఇతి వేదానుశాసనం భవతి. (2 ప్ర. 17 ఖం - 142 సూ) యజ్ఞములను గురించి మనకు అవగాహన లేకపోవుటచే ఈ నిరుత్సాహము. కావున యజ్ఞముల విషయము పెద్దలచే అనుగ్రహించబడినది, నాకు తెలిసినంత వరకు వివరణ చేసి చెప్పటకు ప్రయత్నించుచున్నాను. ఇందు సవరణ లేమైన యున్నచో విజ్ఞులు తెల్పిన సవరించుకొనగలవాడను.

(సశేషం)

మహర్షి మరీచ్యాదుల తిరునక్షత్రములు

కార్యదర్శి :

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ, తిరుమల

భగవాన్ శ్రీ విఖనసాచార్యుల వారి ప్రథమ శిష్యులు నల్వురు. వారు భృగు, మరీచి, అత్రి, కశ్యపులు. శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథములన్నిటినీ వీరే రచించినారు. వారు రచించినవి అన్నియూ లభ్యము కాలేదు. ఈ నల్వురు శ్రీ మహావిష్ణువు యొక్క అవతార స్వరూపములే అని శాస్త్రములు చెప్పుచున్నవి.

"యథా విష్ణుః పురుష సత్యా ఽ చ్యుతా ఽనిరుద్ధ మూర్తీనా మాది మూర్తి స్తథా సర్వవేదమయో విష్ణ ర్విఖనా బభూవ. యథా పురుష సత్యా ఽచ్యుతా ఽనిరుద్ధ మూర్తయ స్తద్ధిన్నాస్తథా భృగు మరీచ్యత్రి కశ్యపా బభూవుః. - శ్రీ విమానర్చనకల్పే శత తమః పటలః

ఈ నలుగురు మహర్షులు అధికారములు, సంహితలు, తంత్రములు, కాండములు, అను పేర్లతో అనేక గ్రంథములు వ్రాసిరి. శ్రీ వైఖానస శాస్త్రమునకు మూల పురుషులు శ్రీ విఖనసాచార్యులవారు, మరియు వారి శిష్యులు భృగు, మరీచ్యత్రి కశ్యపులుగా అందరికీ తెలిసినదే. వీరిలో శ్రీ విఖనసాచార్యుల వారు నైమిశారణ్యము కేతెంచిన రోజు మాత్రము అందరమూ ఉత్సవము జరుపుకుంటున్నాము. (శ్రావణ మాసములో)

కలియుగ వైకుంఠమైన తిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ ప్రభువుకు అర్చనా విధానము శ్రీ వైఖానస శాస్త్రముననుసరించి అనాదిగా జరుగుచున్నది.

"వైఖానసైర్మ హర్షిభిః అర్చయత్వం నరాధిప" -(శ్రీ పద్మపురాణే క్షేత్రకాండే 29 అధ్యా.)

జగత్పతియైన ఆ మహాప్రభువు శ్రీశ్రీనివాస మూర్తి కటాక్షము ఈనాటికి మన ఆచార్యుల వారిపై ప్రసరించి వారి అవతరణోత్సవమును ఈ సంవత్సరము నుండియు తిరుమల తిరుపతి దేవస్థాన యాజమాన్యము తరపున జరుగునట్లు ఆదేశములు యివ్వబడి అట్లే 18-8-97 న మరియు 28-8-97న 29-8-97 తేదీలలో అత్యంత వైభవముగా జరుపబడినది.

శ్రీ విఖనసాచార్యుల వారి అవతరణోత్సవ దినమే శ్రీహయగ్రీవ జయంతి కూడా వచ్చినది. అదియు దీనితో పాటు ప్రతి సంవత్సరము టి.టి.డి. వారు జరుపగలరని ఆశిస్తున్నాము.

శ్రీ భృగు మరీచ్యత్రి కశ్యపుల తిరునక్షత్రములు కూడా తిరుపతి దేవస్థానం వారే జరిపించిన సమగ్రమైన కార్యక్రమముగా యుండగలదని భావించి దానికి తగు కృషి చేయబడుచున్నది. ఈ నలుగురి తిరునక్షత్రములు జరిపించుటకు శాస్త్ర సమ్మతమైన జన్మ నక్షత్ర నిర్ణయము చేయవలసియున్నది.

ఈ విషయమై క్రియాధికారము, విమానార్చన కల్పములలో ఆధారములు లభించినవి.

1) భృగు మహర్షి - వైశాఖ మాస రోహిణీ నక్షత్రము
2) మరీచి మహర్షి - ఆషాఢ మాస పూర్వ ఫల్గునీ నక్షత్రము
3) అత్రి మహర్షి - కార్తీక మాస శ్రవణ నక్షత్రము
4) కాశ్యప మహర్షి - హస్తా నక్షత్రము

కాశ్యప మహర్షికి వైఖానస గ్రంథములలో మాసము స్పష్టతగా తెలియరాలేదు. ఇతర పండితుల అభిప్రాయము శ్రావణ మాసముగా చెప్పబడుచున్నది. వివరములు తెలిసిన వారు విపులముగా వ్రాయగలందులకు కోరుచున్నాము.

భృగు : "వైశాఖే రోహిణీ జాతః ఖ్యాతీశః పుష్పపాణికః"
మరీచి : "తస్యోత్పత్తిః తథా ౭౭ షాఢే నక్షత్రం పూర్వఫల్గునీ"
అత్రి : "వషట్కారశ్చ ఊర్వాణధ్వజః శ్రవణ సంభవః
కార్తిక్యాం మాసి సంభూతః సర్వమన్యత్భృగోరివ"
- క్రియాధికారే పంచమాధ్యాయే

ఈ నలుగురు మహర్షుల యొక్క తిరునక్షత్రములు వైఖానసులందరూ అన్ని చోట్ల జరుపుట యుక్తమని తోచుచున్నది. రానున్న కార్తీక మాసములో అత్రి మహర్షి తిరునక్షత్రము జరుపగలము.

భృగు, మరీచి, అత్రి, కశ్యప మహర్షుల తైలవర్ణ చిత్రము లెక్కడా లేవు. 4 అడుగుల ఎత్తులో ఈ నలుగురి చిత్రపటములు శాస్త్రోక్తముగా వ్రాయించవలసి యున్నది. మంచి చిత్రకారుల పేర్లు తెలిసినవారు వారి అడ్రసులు పంపిన పారితోషికము యిచ్చి ఆ పటములు తయారు చేయించగలవారము.

ఈ నలుగురు ఋషుల ధ్యానశ్లోకములుగాని, జీవిత చరిత్రలుగాని వున్నచో వాటిని లేక పరిశోధన చేసి వ్రాయుటగాని చేసి వాటిని పంపినచో వాటిని ప్రచురించగలవారము. శ్రీ వికనసుల వారి చరిత్ర, ఈ నల్గురి ఋషుల చరిత్ర, వచన కావ్యముగా ఒక 30 పేజీలలో ప్రచురించి ప్రచారము చేయవలయునని సంకల్పము. దీనికి పండితుల, పరిశోధకుల సహాయము అభ్యర్థించుచున్నాము.

ఈ కార్యక్రమము నవంబరు 97 లేక డిశంబరు 1997 మాసాంతముల లోపల పూర్తి చేయవలసి యున్నది.

"శ్రీ వైఖానస శాస్త్ర వర్ధతామభివర్ధతామ్"

సూక్తులు

సేకరణ : G. ప్రభాకరాచార్యులు తిరుమల

విశ్వాసము

దేవుని యందు పూర్ణ విశ్వాసము కలగియుండుము. పవిత్రమైన శాస్త్రముల యందును, పెద్దల మాటలయందును విశ్వాసమును కలిగియుండుము. స్వయముగా నీకు నీవు విశ్వాసము కలవాడవై యుండుము. పరిశుద్ధమైన విశ్వాసము అవసరము.

ముంచుకొస్తున్న ప్రమాదము

D. వైఖనసాచార్యులు
తిరుపతి

దేవాలయ వ్యవస్థలోని మతసంబంధమైనవాటికి, అర్చకులకు రాబోవు కాలములో యిబ్బందులు రాగల సూచనలు కన్పించుచున్నవి. దేవాలయాల అధికారులు ఆలయమునకు ఆదాయము పెంచవలెనని మాత్రమే చూస్తున్నారు. క్రితం కంటె యిప్పుడు ఆదాయము పెరుగుచున్నమాట నిజమే. భక్తులపై నానాటికీ భారము ఎక్కువగుచున్నది. ధనము వెచ్చించగలవారికి భగవంతుని సాన్నిధ్యములో కలుగుచున్న సౌకర్యములు సామాన్యునికి కలుగుట లేదు, పైగా అందుబాటులో కూడ లేవు. ప్రస్తుత పరిస్థితి కొనసాగితే దేవాలయములు వ్యాపార సంస్థలుగా తయారు కాగలవు. వచ్చే ఆదాయంలో మొదటగా సిబ్బంది వేతనములు, సిబ్బందిని పెంచటం, వారి హోదాలు పెంచటం, వారి సౌకర్యాలు పెంచటం జరుగుతోంది. ఆ తర్వాత భక్తుల సౌకర్యాలు, సత్రాలు, కాటేజీలు. దేవునికి బయట జరిగే ఉత్సవాలు కూడ బ్రహ్మాండంగా జరుగుచున్నాయి. ఈ ఉత్సవాలు యిలా జరగటానికి కారణాలు భక్తి కావచ్చు, కీర్తి కాంక్ష కావచ్చు, తప్పనిసరి కావచ్చు యింకా యితర కారణాలు కావచ్చును. యిన్ని జరుగుతున్నా ఆలయం లోపల దేవునికి పూజ సక్రమముగా, శాస్త్రోక్తముగా జరుగుచున్నదా అనేది అనుమానాస్పదమే. ఎందుకంటే యాత్రికులకు దర్శనాలు కావాలి అనే ఆతురతతో లోపల అర్చకునికి కావలసిన వ్యవధిని కేటాయించుట లేదనే చెప్పాలి. దీనివల్ల భగవదారాధనలో లోపం కలుగుతోంది.

అర్చకులు కూడ ఈ వేగానికి అలవాటు పడి మంత్రాలు నేర్చుకున్నా ప్రయోజనం లేదనే భావనకు వస్తున్నారు. మంత్రాలు పూర్తిగా రాకపోయినా అర్చకత్వం చేయగలమనే ధైర్యం కలుగుతోంది. ఈ మధ్యకాలంలో చక్కని వుచ్చారణతో, సంపూర్ణమైన పద్ధతిలో అర్చకత్వం చేసేవారు తగ్గుతూ వస్తున్నారు.

అర్చకులు శాస్త్రములో చెప్పబడిన పద్ధతిలో విలక్షణముగా కట్టు, బొట్టు, జుట్టు వుండాలనే నియమము సన్నగిల్లుతోంది. దీనికి కొన్ని కారణాలు వుండవచ్చును. ఆ వేషధారణ వల్ల ఆలయము బయట అవమానముగా వుంటోందనో లేక గౌరవము తక్కువగా వున్నదనో అనవచ్చును. కాని అది పూర్తిగా యదార్థము కాదు. ఆ వేషములో యుండి బయట దుర్వ్యసనములతో ఉన్నప్పుడు చులకనగా యుండవచ్చును. ఒక పద్ధతిగా వున్నవారికి ఎంతో గౌరవము, మర్యాద వుండుట ప్రత్యక్షముగా చూస్తున్నాము. అసలు కారణాలు సత్సంగము లేకపోవుట, స్నేహితుల ప్రభావము, సినిమాల ప్రభావము వల్లనో ఏమోగాని చదువుకున్న ఆడపిల్లలలో కొంతమంది భార్యలుగానో, మరదలుగానో, చెల్లెలుగానో ఆ వేషమును

నిరుత్సాహపరచుట, తనంతటతానుగా అర్చక లక్షణముల స్వభావము యిష్టపడకపోవుట అని ఒక సర్వేలో తేలినది. కారణము ఏదైనా కట్టు, బొట్టు, జుట్టు శాస్త్రప్రకారము లేని అర్చకులను అన్ని శాఖలలోను, పెక్కు దేవాలయములలో చూస్తున్నాము. ఈ విషయమై చట్టములోను, రూల్సులోను వున్నప్పటికీ అధికారులెవ్వరూ పట్టించుకొనుటలేదు. అసలు అధికారులే పంచె కట్టుకొని, బొట్టుపెట్టుకుని ఆలయమునకు రావటం లేదని అర్చకులు అంటుంటారు. మొత్తంమీద ఆలయములలో అధికారులు, అర్చకులు సాంప్రదాయ పద్ధతికి దూరమవుతున్నారనేది సత్యము.

Act30 of 1987లోని సెక్షను 34 పై తీర్పునిస్తూ సుప్రీంకోర్టువారు ఆనువంశిక అర్చక వ్యవస్థ రద్దు చేశారు (19-3-96 జడ్జిమెంటు). అంతేగాక ఆ యా ఆగమ పద్ధతి ప్రకారము పూజ జరుగుచున్నదా లేదా అనేది ముఖ్యముగాని ఆ పూజ చేయు అర్చకుడు ఆనువంశికముగా వచ్చువాడా లేక ఎవరు అనే అంశము ముఖ్యము కాదన్నారు. ఆ ఆగమ శాస్త్రము నభ్యసించిన వారెవరైనా పూజ చేయవచ్చునన్నారు.

Extract from Para 129 of Supreme Court Judgement.

"Therefore, what would be relevant is not that the candidate who seeks to serve as an archaka must be from that family etc., but must be an accomplished person in Agama rules having faith and devotion in that form of worship and also proficiency to perform rituals and rites, ceremonial rituals appropriate to the temple according to its customs, usages, sampradayams etc.

One who fulfils those pre-conditions is eligible to be considered and appointed to the office of archaka or other similar offices"-

యిదివరకు అర్చకుల జీతాలు G.O. Ms. 1172 ప్రకారము చాల తక్కువగా నుండెడివి. ఆ జీతాలకు యింట్లో పని పిల్లవాళ్ళు కూడ దొరకరు. యిప్పుడు 4-10-96 తేది గవర్నమెంటు రిపోర్టు ప్రకారము 9-5-97 తేది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము మంచి జీతాలు యివ్వవలసి ఉంటుంది. అప్పుడు అందరి దృష్టి అర్చక వృత్తిపై పడగల అవకాశముంది. పాఠశాలలో చేరిగాని విడిగా చదివి పరీక్షలు ప్యాసయిగాని అర్హతలు సంపాదించవచ్చును. అట్టి అర్హత పొందిన వారందరూ కుల, మత విచక్షణ లేకుండా ఉద్యోగానికి అర్హులవుతారు. రాజ్యాంగములోని articles 14, 15 మరియు 16 క్రింద అందరూ సమానమే.

కేరళ రాష్ట్రములో ఆ విధముగా అర్చక నియామకము జరిగి ఇప్పుడు సుప్రీం కోర్టులో కేసు నడచుచున్నది. ఒకప్పుడు "బతకలేక బడిపంతులు" అనేవారు. ఆ రోజుల్లో ఉపాధ్యాయుల జీతాలు అట్లా వుండేవి. ఈ రోజున బాగా జీతాలు పెరిగాక అన్నిటకంటే "సుఖతరమైన ఉద్యోగి బడిపంతులు" అనుకుంటున్నారు. అట్లాగే జీతాలు బాగా పెరిగి,

సాంప్రదాయ కట్టుబాట్లు, అచారాలు మారితే అర్చక వృత్తిపై అనగా ఆ వుద్యోగముపై అకర్షణ పెరిగి గట్టి పోటీ రాగల అవకాశాలు కన్పిస్తున్నాయి.

వైఖానసులలో అర్చక వృత్తిలో వున్నవారిలో కూడ శారీరక కర్మలు చేయించువారు అరుదుగా యున్నారు. అందులో తిరిగి అపర కర్మలు చేయించువారు బాగా తక్కువగా యున్నారు. అష్టాదశ సంస్కారములు శ్రీ సూత్రము ననుసరించి చేయువారు క్రమ క్రమంగా తగ్గిపోతున్నారు.

ఈ పై అంశములను సూక్ష్మంగా తెలియపరచటం జరిగింది. ఆత్మావలోకనము అవుసరము. రాబోవు కాలములో శ్రీ సూత్రమును, శాస్త్ర ధర్మములను, అర్చనా విధానమును, నిలబెట్టుట ఎట్లా అనేది అందరి కర్తవ్యముగా భావించవలయును. దీనిపై పెద్దలు మార్గదర్శక సూత్రముల నిచ్చుటయూ, యువకులు వారి ఉత్సాహమును ప్రోత్సాహమునూ చూపుటయూ అవుసరము. దీనికి సభలు సమావేశముల కంటె చిన్న చిన్న యూనిట్లుగాయున్న తాలూకా, మండల జిల్లా సంఘాలవారే ఎక్కువ ఫలితాలు తీసుకురాగలరు. వారు వారి వారి సమావేశములలో ముంచుకొస్తున్న ఈ ప్రమాదమును చర్చించి తగు ఆచరణ పథకములతో కార్యక్రమములను ఏర్పరచవలసిందిగా ప్రార్థించుచున్నాను.

విజ్ఞప్తి

సుభాషితములు, సూక్తులు, చిన్న చిన్న వాక్యములు అనగా "వినయం సంపది" వంటివి పత్రికలో వేయాలని సంకల్పము. ఈ సూక్తులు చాలా రకాలుగా కొన్ని వేలవరకు శాస్త్రములనుండి, పురాణములనుండి, రామాయణ, భారత భాగవతాదుల నుండి, సాహిత్య గ్రంథములనుండి సేకరించి పలు గ్రంథములు అచ్చు వేయబడి అందుబాటులో నున్నవి. వాటిలో సాంప్రదాయములకు సంబంధించి, ఆచారములకు ధర్మములకు సంబంధించి, వ్యవసాయమునకు సంబంధించి, మంచి నడవడికకు సంబంధించినవి యితర విషయములకు సంబంధించినవీ కలవు.

ప్రస్తుతము మంచి నడవడికకు సంబంధించిన వాటితో ప్రారంభము చేయదలచుకున్నాము. గుణశీలత, నడవడికి సంబంధించి నైతిక విలువ పెంచి సద్భావన కలిగించువాటిని ఏరి వాటికి సుబోధకమగు తెలుగు తాత్పర్యముతో "సూక్తులు - సుభాషితములు" అనే శీర్షికకు వ్రాసి పంపవలసినదిగా కోరుచున్నాము.

ఏ గ్రంథమునుంచి తీసుకున్నదీ దాని పేరు, అధ్యాయము, శ్లోక సంఖ్యలను కూడ తెలుప ప్రార్థన. వచ్చినవాటిలో ఎంపిక చేసి అప్పుడప్పుడు ప్రచురించగలము.

సంపాదకుడు

వైఖానస కొంబూలములు

★ ప్రకాశం జిల్లా యనమదల వాస్తవ్యులు శ్రీమాన్ దీవి రత్నమాచార్యులుగారి ద్వితీయ పుత్రుడు చి॥ పార్థసారధికి, ప్రకాశం జిల్లా రుద్రవరం వాస్తవ్యులు శ్రీమాన్ నారాయణం గోపాలాచార్యులుగారి ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ చందనాదేవిని యిచ్చి ది 22-8-97 న వివాహము జరిపిన సందర్భముగా శ్రీ వైఖానస పత్రికకు శ్రీమాన్ గుడిపూడి గోపాలకృష్ణ మాచార్యులుగారి ద్వారా సమర్పించినది రు. 150 లు.

★ కృష్ణాజిల్లా గుడివాడ వాస్తవ్యులు శ్రీమాన్ నల్లపాటి గోపాలాచార్యులుగారి ద్వితీయ పుత్రుడు చి॥ శ్రీనివాస దాశరథికి, శ్రీమాన్ పెద్దింటి నరసింహాచార్యయలుగారి ఏకైక కుమార్తె చి॥ సౌ॥ వెంకట దుర్గ విజయలక్ష్మిని యిచ్చి ది 22-8-97 న గుడివాడ - గీతాభవనంలో వివాహము జరిపిన సందర్భములో దీవి వీర శితారామాంజనేయా చార్యులుగారి ద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

★ శ్రీమాన్ అగ్నిహోత్రం రామాచార్యులు - జానకి దంపతుల కుమార్తె చి॥ సౌ॥ శ్రీవల్లి పుష్పవతి అయిన సందర్భములో ది 3-9-97 న జరిగిన శాంతి సందర్భముగా శ్రీమాన్ D. V. L. నరసింహాచార్యులుగారి ద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

★ కృష్ణాజిల్లా మచిలీపట్నం వాస్తవ్యులు డాక్టర్ ఎం. వి. పి. కృష్ణమాచార్యులుగారు వార్షిక నవగ్రహ మఖం జరిపిన సందర్భముగా డాక్టర్ ఆర్. కృష్ణభార్గవగారి ద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

★ గుంటూరు జిల్లా నంగంజాగర్లమూడి శ్రీమాన్ డాక్టర్ నారాయణం సత్యనారాయణాచార్యులుగారి మనుమడు డాక్టర్ ఎన్. ఎస్. చక్రధర్ - మద్రాస్ గారి కుమారుడు చి॥ నారాయణం వెంకట శరవణ కుమార్ జన్మదినోత్సవం ది 10-9-97 న జరిగిన సందర్భంగా చిరంజీవిని ఆశీర్వదిస్తూ తాతగారు శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

★ ప్రకాశం జిల్లా స్వర్ణ వాస్తవ్యులు శ్రీమాన్ ఆళహరి వెంకట శ్రీనివాసాచార్యులు - రాజ్యలక్ష్మి దంపతుల ద్వితీయ పుత్రుడు చి॥ వంశీకృష్ణ B.Sc. జన్మదిన సందర్భంగా శ్రీ వైఖానస పత్రికకు రు 58/ సమర్పించిరి.

★ ప్రకాశం జిల్లా స్వర్ణవాస్తవ్యులు శ్రీమాన్ అళహరి హనుమాత్ ప్రసాద్, అళహరి వంశీకృష్ణల సోదరి చి॥ సౌ॥ దీవి మాధవికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుమా శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

★ ప్రకాశంజిల్లా పేరాలలోని విఠల్‌నగర్ వాస్తవ్యులు శ్రీమాన్ దీవి సత్యనారాయణాచార్యులు గారి ద్వితీయ పుత్రుడు కృష్ణప్రసాద్‌కు, ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు వాస్తవ్యులు శ్రీమాన్ నారాయణం వేంకటాచార్యులుగారి పుత్రిక చి॥ సౌ॥

మాధవీలతను యిచ్చి ది 19-10-97 అదివారం రోజున వివాహము చేయుటకు నిర్ణయించి తాంబూలములు పుచ్చుకొన్న శుభసందర్భములో శ్రీ వైఖానస పత్రికకు శ్రీమాన్ దీవి సత్యనారాయణాచార్యులుగారు రు. 58 లు సమర్పించిరి.

★ది. 24-897న గుంటూరు జిల్లా యడ్లపల్లి వా॥లు శ్రీమాన్ దీవి రాధాకృష్ణమూర్తి, మాధవి దంపతులు కుమారుని బారసాల పాన్నూరులో ది. 24-8-97 జరిపి చిరంజీవికి 'హరీష్' అని నామకరణమొనర్చిన సందర్భమున వికనస తాంబూలము రు. 58/- ఒసగిరి.

★ది. 27-8-97న గుంటూరుజిల్లా యడ్లపల్లిలో శ్రీమాన్ దీవి వెంకటాచార్యులవారి గృహమున శ్రీమాన్ గంజాం శ్రీనివాసమూర్తి, వసుమతి దంపతుల కుమారినికి బారసాల జరిపి చిరంజీవికి 'తరుణ్' అని నామకరణమొనర్చిన సందర్భమున శ్రీ వైఖానస పత్రికకు రు. 58/- తాంబూలమొసగిరి.

★ వైఖానస ఆగమ పండిట్ శ్రీమాన్ రాకుదిటి వేంకట సీతారామాచార్యులుగారు ది 1-6-96 న విష్ణు సాయుజ్యమందినారు. వారియొక్క ప్రథమ వర్ధంతి ది 20-6-97 న విజయనగరంలోని శ్రీ జగన్నాథ స్వామివారి ఆలయములో వైభవముగా జరిగిన సందర్భంలో వారి ఆత్మశాంతి కోరుతూ శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు వారి కుమారులైన రాకుదిటి వేంకట రామకృష్ణమాచార్యులుగారు సమర్పించిరి.

★ పశ్చిమ గోదావరి జిల్లా సమిశ్రగూడెం వాస్తవ్యులు శ్రీమాన్ గోవర్ధనం పట్టాభి రామాచార్యులుగారు (రిటైర్డు హిందీ పండిట్) ది 9-7-97 బుధవారం పరమపదించినారు. వీరి పరమ పదోత్సవములో వీరి కుమార్లు, పురుషోత్తం, నరశింహమూర్తి, హరిప్రసాద్‌లు, తండ్రిగారి ఆత్మశాంతిని కోరుతూ శ్రీ వైఖానస పత్రికకు రు. 116 లు సమర్పించిరి.

★ దండిగానపూడి వాస్తవ్యులు శ్రీమాన్ దీవి లక్ష్మీ నరసింహాచార్యులుగారి భార్య శ్రీమతి లక్ష్మీనరసమ్మగారు ది 4-8-97 న పరమపదించినారు. వీరి ఆత్మ శాంతిని కోరుతూ దీవి సీతారామాచార్యులుగారి ద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

★ కృష్ణా జిల్లా తమిరిశ వాస్తవ్యులు శ్రీమాన్ యం. గోపాలాచార్యులుగారి భార్య శ్రీమతి రామానుజమ్మగారి ఆత్మశాంతి కోరుతూ శ్రీ దివి శీతారామాచార్యులు గారి ద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు 58/ సమర్పించిరి.

★ ప్రకాశం జిల్లా పామూరు వాస్తవ్యులైన లయన్ డాక్టర్ నారాయణం శ్రీనివాసాచార్యులుగారి భార్య శ్రీమతి లయన్ లేడి వేంకట రంగనాయకమ్మగారు ది 12-8-97 న పరమపదించినారు. ది 23-8-97 న పరమపదోత్సవము జరిగిన సందర్భంగా యాజ్ఞికులు శ్రీమాన్ రొంపిచర్ల శ్రీనివాస భట్టాచార్యులుగారి ద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు. 116 లు సమర్పించిరి.

ప్రభుత్వ ఆగమ పరీక్షలు - 1997

1997 వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ, హైదరాబాద్‌వారిచే 13-12-1997 న మరియు ది 14-12-1997 న ఆగమ (అర్చక) పరీక్షలు జరుపబడును.

సమయ పట్టిక

13-12-1997

ప్రవేశ : ఉ. గం. 9-30 నుండి 12-30 వరకు సంస్కృతము.
సా. గం. 2-00 నుండి 5-00 వరకు ఆహ్నికము.

వర : ఉ. గం. 9-30 నుండి 12-30 వరకు సంస్కృతము.
సా. గం. 2.00 నుండి 5,00 ఉత్సవము

ప్రవర : ఉ. గం. 9-30 నుండి 12-30 వరకు సంస్కృతము.
సా. గం. 2-00 నుండి 5-00 వరకు ప్రతిష్ఠ.

14-12-1997

ప్రవేశ : ఉ. గం. 9-30 నుండి 12-30 వరకు నిత్యారాధన, మరియు ప్రాయశ్చిత్తము.
సా. గ. 2-00 నుండి 5-00 వరకు ఓరల్ మరియు ప్రాక్టికల్.

వర : ఉ. గ. 9-30 నుండి 12-30 వరకు ఉత్సవ ప్రాయశ్చిత్తం.
సా. గం. 2-00 నుండి 5-00 వరకు ఓరల్ మరియు ప్రాక్టికల్.

ప్రవర : ఉ. గ. 5-30 నుండి 12-30 వరకు ప్రతిష్ఠ ప్రాయశ్చిత్తం.
సా. గం. 2-00 నుండి 5-00 వరకు ఓరల్ మరియు ప్రాక్టికల్.

ఓరల్ మరియు ప్రాక్టికల్ పరీక్షల విషయమై సూచన :

అభ్యర్థులు ఎక్కువైనచో వ్రాత పరీక్ష లేనివారు (మినహాయింపు పొందినవారు) మరియు సంస్కృతము వ్రాయని వారు (కేవలము ఆగమ భాగము వ్రాయగోరువారు) తాము పరీక్ష వ్రాయని సమయములో హాజరు కావచ్చును. ఓరల్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు జరుపు పరీక్షాధికారులు ఈ విషయము గమనించి సమయము సద్వినియోగము చేయగలరు.

పరీక్షా కేంద్రములు :

1) శ్రీకాకుళం జిల్లా - శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానము, అరసవల్లి, **2) విజయనగరం జిల్లా** - మహారాజవారి కళాశాల, విజయనగరం, **3) విశాఖపట్టణం జిల్లా** - శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము, సింహాచలం, **4) తూర్పు గోదావరి జిల్లా** - ఎ) శ్రీ యం. యస్. యన్. చారిటీస్, కాకినాడ, బి) శ్రీ నాళంవారి సత్రము - రాజమండ్రి, సి) శ్రీ వీర వెంకట సత్యన్నారాయణ స్వామి దేవస్థానము - అన్నవరం, డి) శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము - అమలాపురం, **5) పశ్చిమ గోదావరి జిల్లా** - ఎ) డి. ఎన్. ఆర్. కాలేజ -

భీమవరం, బి) ఏలూరు - గాంధీ స్కూలు, **6) కృష్ణాజిల్లా** - ఎ) శ్రీ జాతీయ కళాశాల - మచిలీపట్నం, బి) శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము - విజయవాడ, **6) గుంటూరు జిల్లా** - ఎ) శ్రీ శారదా నికేతన్ - గుంటూరు, బి) పొన్నూరు - శ్రీ భావనారాయణస్వామి దేవస్థానము, **8) ప్రకాశం జిల్లా** - పి. వి. ఆర్. మునిసిపల్ హైస్కూల్ - ఒంగోలు, **9) నెల్లూరు జిల్లా** - శ్రీ తమటగిరి రంగనాథస్వామి దేవస్థానము - నెల్లూరు, **10) చిత్తూరు జిల్లా** - శ్రీ ఎస్. వి. ఓరియంటల్ కాలేజి - తిరుపతి, xxxxxxx - మదనపల్లి, **11) కడప జిల్లా** - శ్రీ అగస్తేశ్వరస్వామి దేవస్థానము - ప్రొద్దుటూరు, **12) అనంతపురం** - ఎ) శ్రీ భాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము - కదిరి, బి) శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానము - కస్సాపురం, **13) కర్నూలు** - ఎ) శ్రీ మహా నందీశ్వరస్వామి దేవస్థానము - మహానంది, బి) శ్రీ రాఘవేంద్రస్వామి మఠం - మంత్రాలయం, **14) అదిలాబాదు జిల్లా** - శ్రీ విశ్వనాథస్వామి దేవాలయము - మంచిర్యాల, **15) నిజామాబాదు జిల్లా** - శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయము - బాసర, **16) కరీంనగర్ జిల్లా** - శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము - ధర్మపురి, బి) శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానము - వేములవాడ, **17) వరంగల్ జిల్లా** - శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానము - వరంగల్లు, **18) ఖమ్మం జిల్లా** - శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము - భద్రాచలం, **19) నల్గొండ జిల్లా** - శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము - యాదగిరి గుట్ట, **20) మహబూబ్‌నగర్ జిల్లా** - శ్రీ సీతారామాంజనేయ స్వామి కల్యాణమండపము - మహబూబ్ నగర్, **21) హైదరాబాదు జిల్లా** - శ్రీ ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాదు, **22) రంగారెడ్డి జిల్లా** - శ్రీ ఎస్. వి. వి. ఎస్. కాలేజ - బోటునపల్లి, సికింద్రాబాదు, **23) మెదక్ జిల్లా** - శ్రీ రామాలయం - సంగారెడ్డి, మెదక్.

జరుపబడు పరీక్షలు :

ప్రవేశ, వర మరియు ప్రవర పరీక్షలు, వైదిక, శైవ, పాంచరాత్ర, వైఖానస, తంత్రసార, వీరశైవ, చాత్తాద, శ్రీ వైష్ణవ, మరియు గ్రామ దేవత, ఆగములలో జరుగును.

పరీక్ష రుసుము :

ప్రవేశ పరీక్ష మొత్తమునకు 50/-, మొదటి భాగము (సంస్కృతము) 25/-, రెండవ భాగము (ఆగమము) 25/-

వర : పరీక్ష మొత్తమునకు 75/-, మొదటి భాగము (సంస్కృతము) 40/-, రెండవ భాగము (ఆగమము) 40/-.

ప్రవర : పరీక్ష మొత్తమునకు 100/-, మొదటి భాగము (సంస్కృతము) 50/, రెండవ భాగము (ఆగమము) 50/-.

దరఖాస్తు ఫారము ధర (పాఠ్య ప్రణాళికతో సహా) ఒక్కొక్కదానికి రూ. 10/-.

పరీక్షా రుసుము క్రాస్ చేయనిది, పోస్టలు ఆర్డరు

కంట్రోలరు, ఆగమ పరీక్షలు, దేవాదాయ శాఖ, హైదరాబాదు వారి పేర, జనరల్ పోస్టు ఆఫీసు, హైదరాబాద్" వద్ద చెల్లింపబడునట్లుగా తేది 1-10-97 గాని, ఆ తరువాత గాని

తీసుకొనిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించవలయును. ఆ పోస్టలు ఆర్డరును తాము పంపు దరఖాస్తుకు జతపరచవలయును. మనియార్డర్లు, చలానాలు స్వీకరించబడవు.

మొత్తము 3 (మూడు) ఫోటోలు అంటించవలయును. ఒకటి దరఖాస్తు ఫారముపై రెండవది ప్రవేశ పత్రము (హాల్ టిక్కెట్టుపై), మూడవది విడిగా ఒక తెల్లకాగితముపై అంటించి ఆ తెల్లకాగితంపై దరఖాస్తు ఫారములో వ్రాసిన అన్ని వివరములు వ్రాయవలయును. ఆ కాగితము కూడా దరఖాస్తు ఫారముతో బాటు కమీషనరు., దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాదు వారికి పంపవలెను.

ఆగమ పరీక్షలుకు హాజరుకాగోరు అభ్యర్థి తనకు సంబంధించిన ఆగమ సాంప్రదాయమునకు తగిన వేషధారణతోనే ఫోటో దిగి, ఆ ఫోటోనే దరఖాస్తు ఫారమునకుజత చేయవలయును. ఒక వేళ అభ్యర్థి ఏ ఆగమ సాంప్రదాయమునకు చెందని వాడైతే తను వ్రాయదలచుకున్న ఆగమమునకు సంబంధించిన సాంప్రదాయ వేషధారణతోనే ఫోటో దిగి ఆ ఫోటోనే జత చేయవలయును. లేనిచో ధరఖాస్తు తిరస్కరించబడును.

పూర్తి చేసిన ధరఖాస్తులు తేది 31-10-97 తేదీ సాయంత్రం వరకు స్వీకరించబడును.

తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. స్వంత చిరునామా గల రూ. 2-00 (రెండు రూపాయలు విలువ గల) స్టాంపులు అంటించిన 10"×5" కవరు పంపవలయును.

దేవాలయములో అర్చకత్వము చేయుచూ తేది 1-7-97కు 40 సంవత్సరములు నిండిన వారు వ్రాత పరీక్ష మినహాయింపు కోరినచో, వారు తాము పనిచేయుచున్న దేవాలయ అధికారుల నుండి తాము దేవాలయములో అర్చకులుగా పనిచేయునట్లు ధృవ పత్రము దరఖాస్తునకు జత చేయవలయును. పుట్టిన తేది ధ్రువ పత్రము కాపీ (గెజిటెడ్) ఆఫీసరుచే ధృవీకరించబడినది కూడా జతచేయవలయును. లేని ఎడల వ్రాత పరీక్ష కూడా వ్రాయవలసి ఉండును. తాము షెడ్యూల్డు కులము లేక తెగకు చెందిన వారమని చెప్పు వారు తమకు సంబంధించిన మండలాధికారి కార్యాలయము నుండి పొందిన ధృవ పత్రము కాపీ దరఖాస్తునకు జతపరచవలయును. తాము ఇంతకు ముందు జరుపబడిన ఆగమ పరీక్షలలో ఉత్తీర్ణులయి, యోగ్యతా పత్రములు ఇంకను తీసుకోని వారు తాము పరీక్ష పాసయిన వివరములు అనగా పరీక్ష వ్రాసిన సంవత్సరము రిజిష్టరు నెం. పరీక్ష కేంద్రము మొదలగు వివరములు దరఖాస్తుల్లో వ్రాయవలెను. భాగములుగా వ్రాయువారు తాము ఇది వరకు ఉత్తీర్ణులైన భాగము ఉన్నచో ఆ సంవత్సరము, రిజిష్టరు నెం. మరియు పాసైన భాగము పేరు సరిగా వ్రాయవలెను.

ఆగమ వర పరీక్షకు కూర్చొనువారు తాము ఆగమ ప్రవేశ పరీక్ష పాసైన వివరములు ఆగమ ప్రవర పరీక్షకు కూర్చొను వారు తాము ఆగమ వర పాసైన వివరములు వ్రాయవలెను. లేనిచో వారు ఆయా పరీక్షలు వ్రాయుటకు అనుమతి ఇవ్వబడదు. ఒకసారి ఎన్నిక చేసుకొన్న పరీక్షా కేంద్రము, ఆగమము మార్చబడదు. దోషములు ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడును.

ఏ కేంద్రములోనైనా, ఏ ఆగమములోనైనా, ఏ పరీక్షకైనా కనీసం 20 మంది అభ్యర్థులు రానిచో, ఆ అభ్యర్థుల కేంద్రము మార్చు అధికారము, కంట్రోలరు, ఆగమ పరీక్ష వారికి ఉండును. మార్పు ఆ యా అభ్యర్థులకు ప్రవేశపత్రము (హాల్ టికెట్) ద్వారా తెలియజేయబడును. ప్రవేశ పత్రములు (హాల్ టిక్కెట్టు) పరీక్షా కేంద్రములకు పంపబడును. అభ్యర్థులు ఆయా కేంద్రములకు పరీక్షలకు ఒక రోజు ముందుగా వెళ్ళి ప్రవేశ పత్రము తీసుకొనవలెను. కేంద్రము మార్పు చేయబడిన వారి ప్రవేశ పత్రములు (హాల్ టిక్కెట్లు) మాత్రము అభ్యర్థులకే నేరుగా పంపబడును.

దరఖాస్తు ఫారములు జిల్లా సహాయ కమీషనర్లు వద్ద 1-10-97 నుండి 31-10-97 తేదీ వరకు నిర్ణయించిన రుసుము రూ. 10/-లు చెల్లించి పొందవచ్చును. ఏ అభ్యర్థియైనా ఏ కేంద్రములోనైనా పరీక్ష వ్రాయవచ్చును.

చాత్తాద శ్రీ వైష్ణవ ఆగమములో ప్రవేశ పరీక్షలో ఆహ్నికములో నారాయణ స్తోత్రము దొరుకుట లేదని తెలిపి నందున రద్దు చేయబడినది. ప్రవేశ పరీక్షలో సంస్కృతములో రఘు వంశము స్థాయి ఎక్కువ అను భావనతో రఘువంశమును రద్దు చేయబడినది.

ఒక వేళ ఒక పరీక్షా కేంద్రములో 300 మంది కంటె మించి అభ్యర్థులున్నచో సాధ్యమయినంతవరకు జిల్లాలోని ఆ కేంద్రము దగ్గరలోనే మరియొక పరీక్షా కేంద్రము ఏర్పాటు చేయు అధికారము పరీక్షా కేంద్రము చీఫ్ సూపరింటెండెంటు వారికి ఉండును.

సం॥ ఎం. వి. ఎస్. ప్రసాద్.
కమీషనరు

//అనుమతితో జారీ చేయబడినది//

కె. సుజాత
ప్రత్యేక అధికారి

పంపినవారు : పి. రాంబాబు, వైఖానస యూత్ ఫోరం, భాగ్యనగర్‌శాఖ

శుభశ్రీ కళ్యాణ వేదిక

M. Sc. (Maths) పాసయి, 5 అడుగులు ఎత్తు కలిగి, మంచి తెలుపు రంగు గలిగిన 23 సం॥ వధువునకు ఇంజనీరుగాని, డాక్టరుగాని చదివిన వరుడు కావలెను. వధువు గోత్రము గౌతమస.

సంప్రదించవలసిన చిరునామా :

D. Dwaraka Nadh M. A.,
S. R. M. O. High School, Guntur - 522 007

విజ్ఞప్తి

శ్రీ వైఖానస పత్రికలో నవంబరు 1997 నుంచి నూతనముగా రెండు శీర్షికలు రాబోవుచున్నవి. వాటికి కావలసిన వ్యాసములను పంపవలసినదిగా కోరుచున్నాము.

I) వైఖానసులలో విశిష్ట సేవలు చేసిన ప్రముఖ వ్యక్తుల పరిచయము.

1. ఇది ఒక పేజీకి సరిపోవునట్లుగా వుండవలెను. గ్రంథ రచయితలుగా నున్నవారి జీవిత చరిత్రలు రెండు పేజీల లోపుగా ఆ గ్రంథములు పేర్లతో సహా కలసివుండవలెను.

2. వారిది స్పష్టముగా వుండునది, ఒక్కరే వున్నది చిత్రపటము లేక ఫోటో పంపవలయును.

3. వారి జన్మస్థలము, జనన మరణ తేదీలు, తల్లిదండ్రుల, గురువుల పేర్లు, విద్యాభ్యాసము, వారు చేసిన సంఘసేవ, వారు రచించిన ముద్రితా ముద్రిత గ్రంథముల వివరము, ఇతర విషయములు స్పష్టముగా పేజీకి 30 లైన్లలో కాగితమునకు ఒక ప్రక్కనే వ్రాసి పంపవలెను.

4. ఒకే వ్యక్తిపై రెండు మూడు వ్యాసముల వచ్చినచో వాటిని కలిపి edit చేసి ఆ వ్యాసకర్తలుగ వారి పేర్లన్నియూ సూచించబడును. లేదా ఒక వ్యాసము మాత్రమే స్వీకరించి ప్రచురించబడును.

II) వైఖానసార్చన గల ప్రముఖ లేక ప్రాశస్త్య లేక చరిత్రాత్మక దేవాలయ చరిత్రను ప్రకటించుట.

1. శ్రీ స్వామివారు ఫోటో ఒకటి, ప్రధాన ద్వార గోపురము ఫోటో ఒకటి పంపవలయును.

2. శ్రీ స్వామి వారిని గురించియూ, వారి మహిమలను గురించియూ, ఆలయ చరిత్రను గురించియూ వ్రాయవలెను.

3. ఆ ఆలయములో గల అర్చక కుటుంబములు ఎన్నియో, ఏ గోత్రము వారో తెలుపవలయును. ప్రధాన అర్చకుని పేరుగాని, వృద్ధ అర్చకుని పేరుగాని, ఆగమ పండితుల పేర్లుగాని రెండు లేక మూడు పేర్లలోపుగా వ్రాసి పంపవలెను.

4. ఆ ఆలయమునకు వచ్చు సంవత్సరాదాయము (అర్చకుల ఆదాయము మినహాయించి) ఆ ఆలయము ద్వారా నిర్వహింపబడుచున్న మత, ధార్మిక సంస్థల లేక కార్యక్రమములు వివరించవలయును.

5. వచ్చిన వ్యాసములను పరిశీలించి edit చేయుటయూ, ప్రచురణ విషయము నిర్ణయించుటలోనూ సంపాదక వర్గము వారి అభిప్రాయములపై ఉత్తర ప్రత్యుత్తరములు చేయబడవు.

ఇవి రెండు వ్యాసములకు సంబంధించినవి. ఇదిగాక సభవారి దిగువ కార్య క్రమములకు దోహదపడవలసినదిగా కోరుచున్నాము. వాటి వివరములు.

III. వైఖానస అర్చకులకు, యువకులకు, ఇతరులకు పునశ్చరణ తరగతులు.

1. కొందఱు దీనిని శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత పరిచయ వేదిక అనిన బాగుండునన్నారు. అదియూ బాగానే యున్నది. ఇంకెవరైనా ఈ పేరు విషయములో వారి సూచనలు వ్రాయవలెను.

2. సభ యొక్క కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు ఆయా జిల్లాలలో ఒక్కొక్క ప్రాంతమునకు పరిశీలకులు గాను, కార్యనిర్వాహకులుగాను వ్యవహరించెదరు.

3. యితర ప్రాంతములలో ఆంధ్రప్రదేశ్ వైఖానస యూత్ ఫోరం వారుగాని, లేక ఆయా ప్రాంతములలో గల వైఖానస మండలులు/పరిషత్‌ల వారుగాని కార్యనిర్వాహకులుగా యుందురు.

4. ఈ కార్య నిర్వాహకుల ద్వారా hand books సరఫరా చేయబడును. ఆయా ప్రాంతములలో ఉపన్యానకులను ఏర్పరుచుటయూ, ఎక్కువ కేంద్రములను నిర్ణయించుటయూ చేయబడును.

ఒక్కొక్క కేంద్రము 15 కిలోమీటర్లు దూరములో గల వారికి సౌకర్యముగా యుండునట్లుండవలెను. అంతకు మించిన దూరములో గల వారికి యింకొక కేంద్రముండునట్లు చూడబడును.

5. కేంద్ర నిర్ణయములో భోజన వసతి, ఆలయములో ఉపన్యాస వసతి యుండునట్లు చూడవలయును. భోజన, ప్రయాణ సౌకర్యాదులు వారికి వారే భరించుకోవలెను.

6. ఆయా కేంద్ర పరిధిలో యున్న అర్చకులుగాని, ఉపాధ్యాయులుగాని, పండితులుగాని, ఉద్యోగస్థులుగాని ఉపన్యాసకులుగా యుండునట్లు చూడవలయును.

7. ఆ సమావేశమునకు హాజరయిన వారి పేర్లు, ఎంత మంది, ఏ రోజు, ఏ స్థలము, భోజన వసతి సమకూర్చిన వారి పేరు, ఉపన్యాసకుని పేర్లతో గల వివరములు ఆయా ప్రాంత పరిశీలకులకు పంపవలసియుండును.

అవన్నియూ సేకరించి ఒకటిగా ఆ కార్య నిర్వాహకులు ఈ సభకు పంపగలరు.

8. ఈ కార్యక్రమము జనవరి 1998 నెల నుంచి ప్రారంభించి జూన్ నెలాఖరులోగా అన్ని కేంద్రములలో పూర్తి కావలయును. అప్పుడు సింహావలోకనము చేసుకొని తర్వాత కార్యక్రమము, దానికి తగినట్లుగా రెండవ తరగతి handbook తయారుచేయబడును. తిరిగి అన్ని కేంద్రములలో పునశ్చరణ తరగతులు నిర్వహించబడును.

ఈ విధముగా 2000 సంవత్సరము పూర్తి యగునాటికి 5 hand books తో మారుమూల గ్రామముల వరకు దివ్య సిద్ధాంతముల ప్రచారము జరుపవలయునని సంకల్పము.

9. ఈ కార్యక్రమములో పాల్గొని సంఘసేవ చేయదలచుకున్నవారు వారి పూర్తి చిరునామాతో తిరుమలలో గల సభ అడ్రసుకు నవంబరు 15వ తేదీ లోపుగా జాబు వ్రాయ ప్రార్థన. ఎవ్వరున్నూ విరాళములిచ్చుటగాని, పుచ్చుకొనుట గాని, చందాలు వసూలు చేయుటగాని చేయనవసరము లేదని మనవి చేయుచున్నాము.

10. సభవారు ఉచితముగా hand books యివ్వదలచుకున్నారు. అయినా కార్యనిర్వాహకుల, ఉపన్యాసకుల ప్రయాణ ఖర్చులకుగాను hand book ధర ఒక్క రూపాయిగా నిర్ణయము చేయబడుచున్నది.

11. జిల్లాల వారీగా కార్యనిర్వాహకుల, ఉపన్యాసకుల సమావేశములు ఆయా జిల్లాలలో జరుపబడి తర్వాత జరుగు ప్రోగ్రాము ఖాయము చేయబడును.

12. ఆయా సమావేశములలో, పునశ్చరణ తరగతులలో సిద్ధాన్త విషయములు తప్ప ఏ యితర విషయములూ చర్చించరాదు. ఈ ప్రచార విషయమై సలహాలు మాత్రము స్వీకరించబడును.

13. కార్యక్రమములను గురించి pamphlets వేయుటగాని, పోస్టు ద్వారా పంపు పద్ధతిగాని వుండదు. మౌఖికముగా ఒకరికొకరు తెలుపుకొనవలయును.

IV. వైఖానస అర్చకులకు సంస్కృత విద్యాబోధన.

ఇది ముఖ్యముగా అర్చక వృత్తిలో యున్నవారి కొరకు నిర్దేశించబడినది. ప్రస్తుతము ఉపాధ్యాయవృత్తిలో యున్న వారుగాని, రిటైరు అయినవారుగాని, సంస్కృత పండితులు గాని వైఖానసులుగా యున్నవారు సంస్కృత భాషను దేవనాగరిలిపిలో బోధించుటకు ఉత్సాహము గలవారు వారి అడ్రసులు తెలుపవలయును.వారికి గల అవకాశము, వారు కోరుచున్న పారితోషికము కూడా తెలుపవలయును.

V. శ్రీ వైఖానస గ్రంథములు.

సెప్టెంబరు 97 సంచికలో గల విజ్ఞప్తి ననుసరించి ఈ దిగువ పుస్తకముల జిరాక్సీ కాపీలు పంపిన శ్రీ ఎ. శ్రీనివాసాచార్యులుగారు, రెడ్డిపాలెం శ్రీ ఎ. రంగాచార్యులు, విజయవాడ వార్లకు మా కృతజ్ఞతలు.

1. శ్రీ వైఖానస సూత్ర దర్పణము. 2. శ్రీ శ్రీనివాస దీక్షిత చరిత్ర (సంస్కృతం) 3. శ్రీ వైఖానస పుణ్యాహం, 4. స్నపనవిధి, 5. బాలకృష్ణ తిరువారాధనం.

మిగతా పుస్తకములలో ఈ దిగువ పుస్తకము గల వారు వివరము తెలుపవలెను.

1. నిరుక్తాధికారము 2. దేవాలయములు వాటి నిర్మాణము

శక్రటరీ

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల

సూక్తులు : **సమయము**

1. సమయము మిక్కిలి విలువైనది. అది ధనము కంటెను ఎక్కువ విలువైనది. ధనమును పోగొట్టుకొన్నచో, మరల సంపాదించవచ్చును. కాని సమయమును పోగొట్టుకొన్నచో, అది మరల రాదు. చిన్న చిన్న క్షణముల కలయికయే జీవితము. నీ సమయమును ప్రయోజనకరముగా ఉపయోగించుము.

సేవ

2. బీదవారిని, వ్యాధిగ్రస్తులను సేవించుము. అవశ్యకత కలవారిని సేవించుము. చింత కలవారిని, వ్యాకులము కలవారిని ఓదార్చుము. పశువులను, పక్షులను భూతదయతో చూడుము. సేవించుట దేవుని పూజ వంటిది. సేవాభావము సర్వోత్కృష్టమైనది.

శ్రీ వైఖానస గ్రంథములు

(గత సంచిక తరువాయి)

- అత్రిలి గోపాలకృష్ణమాచార్యులు
నరసాపురం

"శ్రీవైఖానస కల్పసూత్రము" - పరిపూర్ణతమమని యిదివరకు మనవి చేయఁబడినది. ఇందు 32 ప్రశ్న - సంజ్ఞక విభాగములున్నట్లును, వానిలో - I) శ్రౌతము 21, II) స్మార్త (గృహ్య)ము 7, III) ధర్మము 4 ప్రశ్నలు అని వింగడింపబడియున్నట్లును విశదపఱుపఁబడినది. ఇప్పుడు, ఇంకను కొన్ని విశేషములు తెలుపబడుచున్నవి.

పైకి మూఁడు విభాగములుగా వ్యవహరింపబడుచున్నను శుల్బ - గోత్ర ప్రవర విషయములు కూడ చేరియేయున్నట్లు విద్వద్వరేణ్యులందఱును గ్రహించియే యుందురు; అట్లే యీ సూత్ర పరిపూర్ణత్వమును వారు గుర్తించిరి.

I) **శ్రౌత విభాగములో** - i) సప్తహవిర్యజ్ఞములైన - ౧ అగ్న్యాధేయము, ౨ అగ్నిహోత్రము, ౩ దర్శపూర్ణ మాసములు, ౪ అగ్రయణేష్టి, చాతుర్మాస్యములు, ౫ నిరూఢ పశుబంధము ౬ సౌత్రామణి - విపులీకరించబడినవి. ఇట్లే ii) సప్త సోమయజ్ఞములైన - ౧ అగ్నిష్టోమము, ౨అత్యగ్నిష్టోమము 3 ఉక్థ్యముషోడశి ౪ వాజపేయము ౫ అతిరాత్రము ౬అప్తోర్యామము లో (శుల్బ ఽమాన) విషయములు యథా ఽవసరముగా) వివరింపబడినవి.

సప్తపాకయజ్ఞములు - ౧ స్థాలీపాకము ౨ ఆగ్రయణము ౩ అష్టకాశ్రాద్ధము ౪ పిండ పితృయజ్ఞము ౫ మాసి శ్రాద్ధము ౬ చైత్రి ౭ ఆశ్వయుజి అనునవి గృహ్య (స్మార్త) సూత్రములలో పేర్కొని, విశదీకరింపబడినవి.

శ్రౌత సూత్రములలో హవిర్యజ్ఞములు 11 ప్రశ్నలలోను, సోమ యజ్ఞములు 10 ప్రశ్నలలోను విస్తరింపబడినవి. ఈ శ్రౌత సూత్రము (మూలము మాత్రము) 1941 లో, కలకత్తాలోని "రాయల్ ఆసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్" అను సంస్థ యందు, W. Caland అను పాశ్చాత్య విద్వాంసునిచే ఆంగ్ల పీఠికతో ప్రకటింపబడినది. చివర Index లో ఆయన మూలము నందుదాహృతములైన మంత్ర ప్రతీకములకు ఆకరములను సవివరముగా ప్రదర్శించి మహోపకారము చేసెను. ఈ మహనీయుడే, గృహ్య (స్మార్త) సూత్రమును (మూలము మాత్రము) పై సంస్థయందు 1927 లో ప్రకటించెను. అంతేకాదు - దీనికాంగ్ల భాషా పరివర్తనము చేసి, వేఱుగా 1929 లో పై సంస్థలోనే ప్రకటించెను. ఏ కారణము చేతనో, పై రీతిగా మంత్రముల వివరణము జోలికి పోలేదు. (ఆ పనిని ఇప్పుడే మహానుభావుఁడైనను చేసి, పుణ్యము కట్టుకొనుటకు ముందంజ వేయవలసియున్నది) శ్రౌత సూత్రమును తెలుగు లిపిలో వ్రాయించి, ప్రకటించుటకై, కృష్ణాజిల్లా ఉయ్యూరు "కృష్ణవేణి గ్రంథమాల" యందు 1973 లో ప్రయత్నింపబడినది. కాని, పూర్తి కాలేదు. (1 - 7 ప్రశ్నలు మాత్రమే వారు

ప్రకటించిరి). పిమ్మట Dr.రొంపిచర్ల శ్రీనివాసాచార్యులుగారు (దుగ్గిరాల - గుంటూరు జిల్లా) 1987 లో పూర్తిగా ఆంధ్రాక్షరములలో ప్రకటించి, లోకోపకారము గావించి, కృతకృత్యులైరి. శ్రౌత భాగమునకు వ్యాఖ్యానము గాని, భాష్యాదులుగాని లేవు.

II) గృహ్య (స్మార్త) విభాగములోనే ధర్మ, గోత్ర ప్రవర సూత్రములు కూడ అంతర్భవింపజేయబడినవి. వీనిలో - స్నాన, సంధ్యావందన, సంస్కార, ముమూర్షులక్షణ, తదుపాయ, పాక యజ్ఞ, వివిధ ప్రాయశ్చిత్త, బహు సంకేత వివరణ, చాతుర్వర్ణ్య, తత్తద్ధర్మ, వివాహభేద, నిత్యార్చన, గోత్రప్రవర్యాద్యనేకాంశములు పొందుపఱుపబడి, సూత్రబద్ధములు గావింపబడినవి. ఇవి 11 ప్రశ్నలు (గృహ్యము 7 + ధర్మము, మొ॥ 4) అన్యానపేక్షములు. శ్రౌత - గృహ్య సూత్రములలో ఎక్కడ, ఏ వేద మంత్రములుదహరింపబడినవో - వానిని వైనముగా, వేఱుగా అనుబంధములలో తెలుగు లిపిలో చూపుట ఆవశ్యకము. శ్రౌత సూత్రస్థములైన మంత్రముల కట్టి సూచిక (index)లో అకారాది క్రమములో Calandపండితుడు చూపెను. శ్రీమాన్ వాడపల్లి రంగానాథాచార్యులవారు మంత్ర ప్రశ్న వ్యాఖ్యాన సంపుటములలో అట్టి సూచికను వ్రాసియుంచిరి. ఈ గ్రంథము (వీలైనంత తొందరలో) తెలుగులోనికి రావలెను. ధర్మసూత్ర విభాగము - గృహ్య సూత్రములోని 8, 9, 10 ప్రశ్నలలో వివరింపబడినది. వర్ణాశ్రమ ధర్మములు, వర్ణ భేదములు, వర్ణ సాంకర్య విశేషములు; ఆశ్రమ ధర్మములలో వైఖానసులకు త్రిదండ సన్యాసము చెప్పబడుట విశేషము. సన్న్యాస స్వీకారమునకు ముందు అగ్ని కార్యములను - (అగ్నిహోత్ర, వైశ్వ దేవాదులను) తీర్చుకొని అగ్నిహోత్రహవణిని ఆహవనీయాగ్నియందును, మృచ్చిలా పాత్రలు గాక తక్కిన వానిని గార్హపత్యాగ్నియందును, వానప్రస్థాశ్రమమునుండి సన్న్యాసమునకు వచ్చుచో శ్రామణికాగ్నియందు హోమాదులు చేసి, యందే వానిని ఉంచవలెను. సప్తతి (70) వర్షములు దాటిన పిమ్మట సన్యాసము స్వీకరింపదగును. ఇట్టి విశేషము లన్యసూత్రములలో ఇంత స్పష్టముగా వివరింపబడలేదు.

గృహ్య సూత్రములోని 11 వ ప్రశ్న అంతయు, గోత్ర - ప్రవర నిర్ణయము చేయుచున్నది. ఆరంభమునందే "ప్రవర" శబ్దము నిర్వచింపబడినది. విశ్వామిత్ర జమదగ్ని భారద్వాజ గౌతమాత్రి వసిష్ఠ కాశ్యపు లేడుగురును, అగస్త్యుని సంతానము - వీరిలో శ్రేష్ఠునకు "ప్రవర శబ్దము" రూఢమైనట్లుగా స్పష్టీకరింపబడినది.

గృహ్య సూత్రములోని శారీరక సంస్కారములయందున్న "ఉపనయనము"అనుదాని ప్రసక్తి యందుపనయనకాలము (8 - 16 సం॥) దాటినచో వ్రాత్యతా దోషదూషితుడై, పతితసావిత్రీకుడగు వటునకు - తద్దోష నివృత్తి, ఉపనయనాధికార సిద్ధి కల్గుటకై "వ్రాత్య స్తోమము"ను గాని, "ఉద్దాలక ప్రాయశ్చిత్తమును గాని" అవశ్యము చేసుకొనవలెనని చెప్పుచు, తద్విధానము వివరింపబడినది. ఇదియొక విశేషము. వ్రాత్య శబ్ద నిర్వచనము చూచినచో, 8 - 16 సం॥లలో వడుగు చేయబడని వైఖానసుడెంత నికృష్టుడో చెప్పలేనంత హృదయ వ్యథ కలుగుచు, ఒడలు జలదరించును. 16 వ యేటనైనను వైఖానస బాలురకుపనయన మావశ్యకము.

ఇట్లే వైఖానసులకు "ఆషాఢోపాకర్మ"యొక్క ఆవశ్యకత నొక విశేషముగా సూత్రింపబడినది. శ్రావణోపాకర్మయు వీరికవశ్యాచరణీయమే. "అగ్నిముఖము", "అగ్నిప్రతిష్ఠాపనము", "షట్పాత్రవిధానము" మున్నగు రీతిగా వ్యవహరింపబడు కృత్యమును "ఆఘారము" అని, విఖనస ముని వేఱుగా పేర్కొనెను. అగ్నిముఖము, అగ్ని ప్రతిష్ఠాపనము అనుట తప్పనుట తప్ప. షట్పాత్ర విధానము వైఖానసులకు సమ్మతము కాదు. ఏలయన, వీరి యాఘార ప్రయోగములో - ప్రణీధులు 2, ఆజ్యస్థాలి, చరుస్థాలి, ప్రోక్షణ, శరాశము, దర్వి స్రువము (కొన్ని హోమములకు - స్రువము, జుహువు, ఉపజుహువు) అనునవి చాలా కలవు.

ఈ గృహ్య సూత్రములోని చతుర్థ ప్రశ్నమున త్రయోదశ ఖండము నందలి "నవ గ్రహ శాంతి" విధానములో నవగ్రహములకు అధి దేవతలు మాత్రమే చెప్పబడినవి. వ్యాఖ్యాతలు ప్రత్యధిదేవతలకు, వారి స్థానములకు, పీఠములకు, తత్తద్దైవత్వములను తెల్పిరి. కాని, ఆచరణములో ప్రత్యధి దేవతల ప్రసక్తి కొన్నిచోట్ల లేదు; కొన్నిచోట్ల - కొందఱు ఆచరించుచునే యున్నారు.

సూర్యమండలము చతురస్రాకారముగా ఉన్నట్లు చెప్పబడుటచే విఖనసముని, వైఖానస సూత్రము పరమ ప్రాచీనములే (196 కోట్లు సం॥ల కంటే పూర్వము) - అనుటయే గాక, ఏ తద్వైశిష్ట్యమునకిదియొక కారణమని, శ్రీనివాస దీక్షితులవారు "దశవిధ హేతునిరూపణము" (శ్రీ సూత్ర భాష్యమైన "తాత్పర్య చింతామణికి" ఉపోద్ఘాతము) నందు కంఠోక్తిగా పేర్కొనియున్నారు.

వైఖానసము (వైదికము), పాంచరాత్రము (తాంత్రికము) - అను ద్వివిధ వైష్ణవ శాస్త్రములలో దేనిచేనైనను విష్ణ్వారాధన విధానమును రూపొందించుకొని, తత్ప్రకారము భగవానునారాధించి, ధన్యత్వమునొందవచ్చును. ఇందు ద్వేషవైషమ్యములు కూడవు. కనుకనే వేంకటనాథ వేదాంత దేశికులు (తమ) "శరణాగతిదీపిక" అను లఘు గ్రంథములో - "త్వాంపాంచరాత్రిక న యేన, పృథగ్విధేన వైఖానసేన చ పథానియతాధికారాః సంజ్ఞావిశేషనియమేన సమర్చయంతః, ప్రీత్యానయంతి ఫలవంతిదినాని ధన్యాః॥" అనుచు నిష్పక్షపాతముగా వక్కాణించుటయేగాక, (తమ) "సజ్జన సంభవము" అను లఘుకృతియందు వైఖానస వైశిష్ట్యమును జక్కగా శ్లాఘించిరి.

(సశేషము)

మాట

2. సత్యముగా మాట్లాడుము. మధురముగా మాట్లాడుము. మృదువుగా మాట్లాడుము. ప్రేమతో మాట్లాడుము. ఎవరిని నిందించకుము. ఎవరినిగాని విమర్శించకుము. మంచి మాట వలన నీకును ఇతరులకును శాంతిగాను, ఆనందముగాను యుండును

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములు

- దీవి శ్రీనివాస దీక్షితులు, తిరుమల

అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడూ, కలియుగ ప్రత్యక్ష దైవమూ అయిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు తిరుమల క్షేత్రములో 2-10-97 నుండి 11-10-97 వఱకు జరుగును. ఇవి సౌరమానము ప్రకారము పెరటాశి నెల (కన్యామానము)లో శ్రవణ నక్షత్రము నాడు అవబృథోత్సవము (చక్ర స్నానము) జరుగునట్లుగా నిర్ణయించబడును. ఈ చక్రస్నానమునకు 10 రోజులు ముందుగా అంకురార్పణ జరుగును. మరుసటి దినము 3-10-97 సాయంత్రము ధ్వజారోహణముతో బ్రహ్మోత్సవము ప్రారంభమగును.

బ్రహ్మచే మొదటగా ఈ ఉత్సవము జరుపబడినందువలన దీనిని బ్రహ్మోత్సవమందురు. ప్రతిరోజు ఉదయము, సాయంత్రము వుత్సవములకు ముందుగా బ్రహ్మరథము ముందు నడచుచుండగా ఊరేగింపులు జరుగును. ఆ బ్రహ్మరథములో విగ్రహముండదు.

బ్రహ్మోత్సవ కార్యక్రమము

	ఉదయము	సాయంకాలము, రాత్రి
2-10-97 గురువారం	-	అంకురార్పణము శ్రీ సేనాధిపతి ఉత్సవము
3-10-97 శుక్రవారం	-	ధ్వజారోహణము బంగారు తిరుచ్చి ఉత్సవము పెద్ద శేష వాహనము
4-10-97 శనివారం	చిన్న శేష వాహనము	ఊంజల్ సేవ హంసవాహనము
5-10-97 ఆదివారం	సింహవాహనము	ఊంజల్ సేవ ముత్యపు పందిరి వాహనము
6-10-97 సోమవారం	కల్పవృక్ష వాహనము	ఊంజల్ సేవ సర్వ భూపాల వాహనము
7-10-97 మంగళవారం	మోహినీ అవతారము	ఊంజల్ సేవ గరుడ వాహనము
8-10-97 బుధవారం	హనుమంత వాహనము	స్వర్ణ రథము గజ వాహనము

9-10-97 గురువారం	సూర్యప్రభ వాహనము	ఊంజల్ సేవ
		చంద్ర ప్రభ వాహనము
10-10-97 శుక్రవారం	రథోత్సవము	ఊంజల్ సేవ
		అశ్వవాహనము
11-10-97 శనివారం	పల్లకీ ఉత్సవము	బంగారు తిరుచ్చి ఉత్సవము
	అవబృథోత్సవము	ధ్వజావరోహణము

ఈ బ్రహ్మోత్సవాల సమయములో ఆర్జిత కళ్యాణోత్సవములుండవు. బ్రహ్మోత్సవములకు, వాహన సేవలకు రుసుము చెల్లించి ఆయా కైంకర్యములు భక్తులు జరిపించవచ్చును.

ప్రతిదినము శ్రీవారి ఆస్థాన మంటపములో పురాణ కాలక్షేపము, భజనలు, హరికథలు, ధార్మికోపన్యాసములు, సంగీత కచేరీలు జరుపుదురు. యాత్రికులకు 25,000 మందికి ఉచిత భోజన సదుపాయములుండును. ప్రత్యేక రైళ్ళు, ప్రత్యేక బస్సులు దేశము నలుమూలల నుండి ఏర్పఱచెదరు. విద్యుద్దీపాలంకరణ, ఉద్యానవనముల ప్రత్యేక పుష్ప ఫల ప్రదర్శన, దేశములోని అన్ని ప్రాంతముల నుంచి వచ్చిన వారిచే భజనలు, ఉత్సవములు వేడుకలు తిరుమలలో చూచుటకు వేయి కన్నులున్ననూ చాలదు.

వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తికించన
వేంకటేశ సమో దేవో నభూతో న భవిష్యతి ॥

కలియుగ వైకుంఠము చూచి తరించవలసినదే గాని వ్రాయనలవి కాదు.

విజ్ఞప్తి

1997 ఆగష్టు మాసమునుండి వికసన తాంబూలము కనీసం రు. 58 లు గా నిర్ణయించబడిన విషయము పత్రికాముఖముగా తెలియజేసినాము. అయినను కొంతమంది రు. 25 లు వికసన తాంబూలముగా M.O. ద్వారా పంపుచున్నారు. శ్రీ వైఖానస పత్రికలో ప్రచురించవలెనంటే తప్పక రు. 58 లు కు తక్కువ కాకుండగా వికసన తాంబూలము పంపవలసినదిగా తెలియగోరుచున్నాము.

చందాదారులు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపునప్పుడు, వారి చందా నెంబరును తప్పనిసరిగా తెలియజేస్తూ రిప్లై కార్డు గాని, కవరు గాని తప్పక పంపవలెనని తెలియజేయుచున్నాము.

వ్యాసకర్తలు పేజీకి ఒకప్రక్క మాత్రమే విడివిడి అక్షరములతో వ్యాసములు వ్రాసి పంపవలసినదిగా కోరుచున్నాము.

సంపాదక వర్గము

"తులసి ప్రాశస్త్యము"

డాక్టర్ పి. నరసింహాచార్యులు

వలేటి వారి పాలెం, ప్రకాశం జిల్లా

తులసి చెట్టును మనము లక్ష్మీ స్వరూపముగ భావించి పూజించుచున్నాము. విష్ణు అర్చన యందు తులసిని ప్రధానముగ ఉపయోగించుట కలదు. మరియు మన గృహములందు పవిత్రమైనదిగ, లక్ష్మీ స్వరూపిణిగ స్త్రీలు ముఖ్యముగా పూజించుట సంప్రదాయము.

తులసి పర్యాయ పదములు : 1) సురసా 2) తులసి 3) గ్రామ్యా 4) అలసా 5) అధీతార 6) బహుమంజరీ 7) గౌరీ 8) భూత ఘ్నీ 9) సుగంధక 10) దేవ దుందుభి 11) చక్రపర్ణీ 12) సుర మంజరీ 13) సురభి

తులసి ప్రార్థన :

శ్లో ॥ నమస్తులసి సర్వజ్ఞే పురుషోత్తమ వల్లభే ।
పాహిమాం సర్వ పాపేభ్యో సర్వ సంపత్ప్రదాయిని ॥

పురుషోత్తముని పత్ని అయిన లక్ష్మీ దేవి । సర్వ పాపములు పోగొట్టునది, సర్వ సంపదలు కల్గించునది తులసి మమ్ములను కాపాడు గాక । అని అర్థము.

శ్లో ॥ యన్మూలే సర్వ తీర్థాని యన్మధ్యే సర్వ దేవతా ।
యదగ్రే సర్వ వేదాశ్చ తులసీం త్వాం నమామ్యహం ॥

తులసి చెట్టు యొక్క మూలమునందు సర్వ తీర్థములు, మధ్య యందు సమస్త దేవతలు, అగ్ర మందు సర్వ వేదములు గల తులసీ మాతకు నమస్కారము.

దీనిని అని Occimum Sanctum లాటిన్‌లో వ్యవహరింతురు. Labiataeకుటుంబమునకు చెందినది.

ఆయుర్వేద వైద్యములో తులసిని అనేక విధములుగ వ్యాధి శమనముగ ఉపయోగింతురు. ఔషధ కల్పములలో, ఆమయక ప్రయోగముల యందు ఉపయోగించు ద్రవ్యము.

శ్లో ॥ తులసీ లఘు తీక్ష్ణోష్ణా రూక్షాచ కఫ వాత నుత్ ।
క్రిమి దోష హరత్యేషా రుచి కృద్వహ్ని దీపనీ ॥

తులసి లఘువుగను, తిక్తముగను, ఉష్ణముగను, రూక్షముగను వుండును. మరియు కఫ వాతములను, క్రిమి దోషమును శమించును. అగ్ని దీపనమును కలిగించును.

హిధ్మ కాస శ్రమ శ్వాస పార్శ్వాడ క్పూతి గంధహా సురస ॥ (అష్టాంగ హృదయం, సూ.స్థా)

తులసి ఎక్కిళ్లు, కాసము, శ్రమ, శ్వాస రోగము, పార్శ్వ శూల, దౌర్గంధ్యమును హరింప జేయును.

తులసి స్వరసమును తేనెతో కలిపి యిచ్చిన శ్వాస, కాసలు శమించును. కృమిహరముగ పనిచేయును.

ఇంకను వివిధ వ్యాధులలోను, ఔషధములు తయారు చేయుటలోను తులసిని ఉపయోగింతురు. విస్తర భీతితో యిందు తెలుపుట లేదు.

వైద్య రీత్యా ప్రతి దినము ఒక తులసి దళమును సేవించిన చో ఆరోగ్యమునకు మంచిది.

శ్లో ॥ విష్ణు పాదార్పితం మాల్యం నమామి తులసీ దళం
కోటి జన్మకృతం పాపం తక్షణేన వినశ్యతి ॥

కోటి జన్మలలో చేసిన పాపములను కూడ తులసీ దళము పోగొట్టును.

మరియు మనం దేవాలయములలో తులసిని కలిపి తీర్థము యిచ్చునపుడు కూడ "సర్వ వ్యాధి హరణం, శ్రీ విష్ణు పాదోదకం, పావనం, శుభమ్" అని చదువుచున్నాము.

ఈ విధముగ తులసి వైద్యరీత్యా, అనేక వ్యాధులను శమింప చేయుటయే గాక, లక్ష్మీ స్వరూపిణిగ మనకు సమస్త శుభములను కలిగించునని శాస్త్రము చెప్పుచున్నది.

లోకాస్సమస్తాః సుఖినో భవన్తు ।
సమస్త సన్మంగళాని భవన్తు ॥

భాగవత పద్యగాథావళి

దశావతారములు

(8) శ్రీ కృష్ణావతారము

(గత సంచిక తరువాయి)

రచన:

శ్రీ కాలనాధభట్టు వీరభద్రశాస్త్రి

ఒకదినంబు కృష్ణుడుట్టిపైయున్నట్టి
వెన్నకుండ కొట్టవిసరెరాయి
కుండపగిలె, వెన్నపడెను క్రింద, తినెను,
కోపమున యశోద ఓపలేక 533

రోటికతని కట్టె! కొంటె కృష్ణయ్యయు
రెండు మద్ది చెట్లనడుమ నడచె
కూలె రెండు చెట్లు కూకటి వ్రేళ్లతో
తీరె శాపమాకుబేరసుతుల 534

వంటిపైననెట్టి వస్త్రము లేకుండ
దేవ మౌని రాక తెలసి కూడ
నిలచియున్నమమ్ము నెలమిశపించెను
మద్దిచెట్లుగాను మారుడంచు 535

తప్పుచేసినాము దయజూపమనికోర
ద్వాపరయుగమందు వాసుదేవు
వల్ల తొల్లిరూపువచ్చుననెను, యిపుడు
మాకు తీరె శాపమావిధముగ 536

యక్షసుతులు కృష్ణనట్లు కీర్తించిరి
శలవుతీసికొనిరి చనిరివేగ;
శబ్దమయ్యెనంచు చనుదెంచెనుయశోద
చిన్నిసుతుని గాంచె చెట్ల నడుమ 537

వయసునందు పిన్న బలమునందున మిన్న
యితడు బాలుడేన? ఏమి వింత?
దుష్టరక్కసులను దునుమాడె! బెరేర!
ఇంక ముందు ముందు ఏమి జరుగు? 538

ఎందువలనొగాని ఎన్నో అరిష్టముల్
కల్గుచుండెనిచట, గాన మనము
వెడలవలయునంచు బృందావనమునకు
చనిరినందుడాది సకల జనులు 539

ఆవు దూడ రూపమంది వృతాసురు
డేగుదెంచె, వాని నిట్టె చంపె
కృష్ణునకది యొక్క కేళిగా కన్నట్టె
గోపబాలురెంతొ కూర్మినొంద 540

బకుడు రక్కసుండు బకమువలె చెరువు
గట్టుపైన నిలచె కపటయుక్తి
వెన్నుడటకు రాగ వెంటనే మ్రింగగా
శౌరి కంఠమందు చేరి నిలచె 541

మింగలేకపోయి కొంగకక్కెను, శౌరి
నెరు చీల్చె గడ్డిపరకవోలె
తపచలను బాపి ఆగోపజనులపై
కృష్ణుడటుల అమిత కృపను జూపె 542



గోప బాలురెపుడు గూడియందురతని
ఆలమందగాతురమిత యుక్తి
నందసుతుల తోడ నడయాడుటయె వారి
పూర్వ జన్మలోని పుణ్యఫలమె 543

దనుజుడైన బకుని తమ్ముడఘాసుర్డు
కొండచిలువవోలె గోకులాన
దారి కడ్డమయ్యె! హరి నోటిలో జేరి
పొట్ట చీల్చి వాని మట్టుబెట్టె 544

కలదు బృందవనిని కాళిందియను పాము
కలుషితంబుచేసె కొలని జలము
నీరు త్రాగి పశువు నేలకొరిగిపోవ
అతని తోడపోరె అచ్యుతుండు 545

శిరముపైన ఎక్కి చిన్ని పాదాలతో
నొక్కి నాట్యమాడ సొక్కె పాము
అతని సతులు వచ్చి అర్థించ కరుణించి
విడువ, మడుగు విడచి వెడలె పాము 546

యాదవులొకసారి అమరేంద్ర యాగంబు
చేయ నెంచ, శౌరి చేయవలదు
అతనికన్న మేలు ఆ గోవర్ధన గిరి
చేయు, దాని పూజ చేయుమనియె 5

నందసుతుని పలుకులందరు పాటించి
గిరికి పూజ చేసి మురిసినారు
ఇంద్రుడాగ్రహించి ఎనలేని వర్షాలు
కురియుచేసెనపుడు వారిపైన 5

చిన్ని కృష్ణుడంత చిటికెన వ్రేలుపై
గిరిని ఎత్తె వాన కురవకుండ
చేరిరందరటకు శౌరి రక్షణమున
ఇంద్ర బాధ మరచిరింపుగాను 5

ఏడు దినములట్లు ఏరులు వరదలై
పారునట్లు కురిసె వాన, చివర
కమరపతికి గర్వమణిగిపోవనతడు
కేలు మోడ్చి చేరె కృష్ణు దరికి 5

బాలకృష్ణ లీల పరికింప పరమేష్ఠి
గోపసుతులదాచె గోప్యముగను
తిరిగి సృష్టి చేసె హరి యవ్వారిని
చూచి బ్రహ్మ మిగుల చోద్యమందె 5

కమలనాభుడతడు కరుణాంతరంగుడు
తనకు జన్మదాత తండ్రి యంచు
తెలిసికొనె విధాత తిరిగి గోప సుతల
గోకులమున కంపె కూర్మితోడ 5

అట్లె యొక దినమున అగ్ని దేవుడు కూడ
నందబాలు లీల నరయగోరి
గోకులంబు జుట్టె ఘొల్లమనిరి జనులు
వాసుదేవుడంత వహ్నిబట్టి 553

నీరు తాగినట్లు నేర్పుగా మ్రింగెను
సిగ్గు చెంది అగ్ని శ్రీహరి దరి
చేరి మొక్కెను తన చేష్టల మన్నించ
వేడి శలవుగొని వెడలిపోయె 554

కంసుడంపినట్టి కరకు రక్కసుల
అంపెయముని చెంత కచ్యుతుండు
దుష్టపీడలన్ని తొలగ గోపజనులు
రక్తినొందిరతని రక్షణమున 555

యమునలోన స్నానమాడెడి వనితల
చీరలన్ని దాచి చెట్టునెక్కె
చేతులెత్తి తనను చెలువలు వేడిన
పిదప వలువలిచ్చె యదుసుతుండు 556

మరచినారు పతుల మగువలు, కృష్ణుని
ప్రేమ భావ మరయ లీలలరయ
అందరతని తోడ బృందావనములోన
తలచినారు కలియ తమకమొంది 557

నేల నిండిపోయె నిండు వెన్నెల కాంతి
చేరినారు కృష్ణుచెంత కచట
రాసలీలలోని రాగాను భవము
పొందిపరవశంబు చెందినారు 558

నారి నారి నడుమ నల్లనయ్య మరియు
హరికి హరికి మధ్య నారి యుండె
ప్రేమసాగరంబు బృందావనిని పొంగె
రాసలీల మధుర లాస్యమొప్ప 559

పరిగణింపబడిరి ప్రకృతి పురుషులుగా
రాధ కృష్ణులవని రమ్య మలర
వారి ప్రేమగాంచి పరవశించె భువియు,
జగతి స్వార్థరహిత సకల జనులు 560

తనను జంపువాని యునికి తెలిసె గాని
అతని మట్టుబెట్టనంపువారి
నెల్ల అతడె గూల్చె; ఏమి చేయవలను
అనుచు కంసుడెంతొ అలమటించె 561

ధనురయాగమొకటి తలపెట్టి కంసుడు
దాని చూడగాను తరలి రమ్మ
నమని కృష్ణుని బలరాముని పిలువ, అ
క్రూరు ననిపె ఎంతొ కుటిల గతిని 562

గోకులము అక్రూరురాక, రాకను గల
కారణంబు తెలిసి కలవరంబు
చెందె, నందుడును యశోదయు దిగులుతో
చేష్టలుడిగిరేమి చేయలేక 563

కంసునాజ్ఞ మీర కల్గును కష్టము
లను భయమున నందు డంపె సుతుల
మధుర కేగి వారు మామను చూడగ
పయనమైరి ఆత్రపడుచునెంతొ 564

మధురలోని జనులు మాధవుని గనగ
ఏదొ తెలియనట్టి ఎదలోన మధుర
భావ మందినారు పరవశానను వారు
విష్ణుదేవుడిలను వెలసెనంచు 565

రాచవస్త్రములను రజకుడు కొనిపోవ
వానినడ్డగించి బలిమితోడ
తీసికొని ధరించి తిరిగి మరలినారు
వీధులందు రమ్య వేషమందు 566

కుబ్జయనెడి వనిత గూని శరీరము
తోడ గంధ పుష్పతోయజముల
తెచ్చుచుండ వారు తీసికొనిరి; కృష్ణు
డు తొలగంగజేసె అతివగూని 567

వీధులందు తిరుగు వేళ, కువలయపీ
డనగజమదమణిచి దాని దంత
ములను పీకి తమకేల బట్టి చనిరి
ధనుర యాగమున్న తటికి వారు 568

ధనువునెత్తి శౌరి దర్పంబు చూపించ
ఫెళ ఫెళమని ధనువు విరిగిపోయె
ధ్వనిని వినగ కంసుడదరిపోయెను, గుండె
ఝల్లుమనియె, మేను చల్లబడియె 569

జంకు వీడి పిదప చాణూరుముష్టిక
యోధుల పిలిపించె, యుద్ధమందు
బాలురిద్దరినెటొ పరిమార్చుమని తెల్పె
ముష్టిఘాతములతొ మోస పుచ్చి 570

గున్నయేనుగులకు మిన్నయో దేహాలు
మల్లులౌరవారు; పిల్లలకట
వీరు, వారితోడ పోరు సల్పగలరె?
శంకనొందినారు సభికులచట 571

ఓర చూపునయొకసారి మల్లులగని
ఎగిరి వారిపైకి యిట్టె దూకి
నేలను పడవైచి కాలరాచిరి బల
రామకృష్ణులు బహులాఘవముగ 572

మల్ల యోధులు పరిమార్చబడినతీరు
గాంచికుపితుడయ్యె కంసరాజు
తానుపేక్ష చేయ తగదింక వారిని
స్వయముగాను తానె చంపవలయు 573

తలచి కంసుడంత తక్షణమే కత్తి
దూసికదలె కృష్ణు డెసకు! అతని
రాక గనెను శౌరి! రా మామ! నొ కొర
కీవు వేచియుంటి వింత వరకు 574

ఇదిగొ నీకు కాల మింక చెల్లెనటంచు
కృష్ణుడతని పైకి కేసరివలె
దూకి, క్రిందకుపడదోసి రొమ్మున గుద్ది
విగతజీవు జేసె వేడ్కతోడ 575

సాధు సాధుయంచు సకల దేవతలును,
పృథ్వి సకల జనులు పేర్మితోడ
కృష్ణుని బహురీతి కీర్తించిరప్పుడు
భూమిభారమణగిపోయెనంచు 576

తల్లితండ్రుల చెర తప్పించె కృష్ణుడు
వారి దివ్య పాదపద్ములకు
అన్నదమ్ములిరువురమితభక్తిని ప్రణ
మిల్ల పులకరించె యుల్లమందు 577

చెరలొయున్న యుగ్రసేనుని విడిపించి
మధుర రాజు చేసె మాధవుండు
దేవకి మరియు వసుదేవుడు బిడ్డల
గాంచి మురిసి రమిత కౌతుకమున 578

(సశేషం)



Annexure & Advertisement

వైఖానస

యూత్ ఫోరమ్ న్యూస్

(ఈన్యూస్ వైఖానస యూత్ ఫోరమ్,ఆంధ్రప్రదేశ్, విజయవాడ Regd. No. 25/93 ద్వారా ప్రచురించబడుచున్నది)

అక్షరసుమాంజలి

"వార్తయందు జగము వర్ధిల్లు చున్నది. వార్తవిస్తరిల్లవలయు జగతి...." అని మన పూర్వీకులు చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ప్రపంచంలో ఏ మూల ఏది జరిగినా, క్షణాలలో వార్తగా మన ముంగిటకు వచ్చేస్తున్న రోజులివి. ఈ సమాచార వ్యవస్థలో ఎన్నెన్నో సాధనాలు ఉన్నప్పటికి పత్రికల పాత్ర ప్రముఖమయినదని చెప్పవచ్చును. ఈనాడు, మన పరిసర ప్రాంతాలలోని విశేషాలను, వార్తలను పత్రికల ద్వారా మాత్రమే తెలుసు కొగలుగుతున్నాము. ఈ క్రమంలోనే వైఖానస శాఖీయులు కూడా తమ కోసం ఎక్కడెక్కడ ఏయే సంస్థలు కృషి చేయుచున్నవి, అవి ఎంతవరకు ఉపయుక్తంగా ఉన్నవి అని ఆలోచన చేయుట సహజం.

అయిదు సంవత్సరాల క్రితం స్థాపింపబడిన వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్, విజయవాడ అనే ఈ సేవా సంస్థ శాఖీయుల యొక్క ముఖ్యంగా యువత సర్వ శ్రేయోభివృద్ధికి కృషి చేయుచున్నది. అయినప్పటికి ఈ సంస్థ కార్యకలాపాలు దేశం నలుమూలలా మరెందరో శాఖీయులకు తెలియవలసి యున్నది. ఈ సంస్థ ఆశయాలు, అనుసరిస్తున్న పద్ధతులు, భవిష్యత్ ప్రణాళికలు వారందరికి తెలుపుటకు అటులనే వారికి కావలసిన సేవలు తెలుసుకొనుటకు ఒక "యూత్‌ఫోరం న్యూస్" తప్పనిసరి అని గుర్తించడం జరిగింది. పెద్దల శుభాశీస్సులతో, శ్రేయోభిలాషుల శుభాకాంక్షలతో త్రైమాసికగా రూపొందించిన ఈ 'యూత్ ఫోరం న్యూస్' ప్రారంభ సంచికను విజయదశమి శుభాకాంక్షలతో మీ ఆదరించి, సూచనల నందించగలరని అభిలషిస్తున్న మీ సేవాభిలాషులు.

డాక్టర్ దీవి శ్రీనివాసకృష్ణ
అధ్యక్షులు

అగ్నిహోత్రం చక్రధరాచార్యులు
ప్రధానకార్యదర్శి

రండి.. కలసి పయనిద్దాం... ప్రగతిసాధిద్దాం

మన భారతీయ సంస్కృతిలో ఒక విశిష్టస్థానాన్ని పొందినది "వైఖానస సాంప్రదాయం."అనేకానేక మార్పులు చేర్పులకు గురి అవుతున్న నేటి సమాజంలో దానిని పరిరక్షించు కొనవలసిన ఆవశ్యకత ఏర్పడినది. అందుకు దేశవ్యాప్తంగా సమైక్యమయిన మరియు సుసంఘటితమైన సమష్టి కృషి అవసరం. అట్టి కృషి వైఖానస యువతకే సాధ్యం. ఎట్టిసాధనకైనా ఒక వేదిక ముఖ్యం. అదే వైఖానస యూత్ ఫోరం ఆవిర్భ వించుటకు మూలకారణం. విజయవాడ నగరంలో వైద్య విద్య నభ్యసించిన చిరంజీవులు పెద్దింట రఘు, సుదర్శనం శ్రీకుమార్ పెరుమాళ్ళు, నారాయణం శ్రీకాంత్, బృందావనం రంగనాధ్‌ల ఉత్సాహం, ఆలోచన, నిర్విరామ కృషి, కార్యదీక్షలతో ఈ సంస్థ ప్రారంభమైనది. శ్రీమాన్ వేదాన్తం రామకృష్ణమాచార్యులు గారు ఈ సంస్థ ప్రారంభంలో మాకు చేసిన సహాయ సహకారములు మేము ఎన్నటికి మరవలేము అలాగే నాటి నుండి ఎందరెందరో మహానుభావుల ఆదరణ, ఆశీస్సులు, సలహాలు, సూచనలు, స్ఫూర్తి, వితరణలతో ప్రగతి పథంలో సాగుతూ ఐదువసంతాలు పూర్తయి, ఆరవ సంవత్సరంలోకి అడుగిడుచున్నది ఈ యూత్ ఫోరం. ఇది వైఖానస యువలోకం గర్వంతో చెప్పుకో తగ్గ విషయం.

ది. 16.8.92న సంస్థ ప్రారంభోత్సవ సభ, ది. 26.1.94న మొదటి వార్షికోత్సవ సభ విజయవాడలోని త్రిశక్తి పీఠం నందు అశేష వైఖానస జనవాహిని స్పందనతో, అనూహ్యమైన రీతిలో విజయవంతంగా జరిగిన మధురానుభూతికి మీలో కొందరు ప్రత్యక్ష సాక్షులై ఉంటారని విశ్వసిస్తున్నాము. ఆ అనుభూతి అనిర్వచనీయము. ఆస్ఫూర్తితో ఈ సంస్థ నిర్వహించిన సేవా కార్యక్రమాలను క్లుప్తంగా వివరించడం అవసరం.

❁ శాఖీయుల సౌలభ్యం కొరకు కృష్ణా పుష్కర సామూహిక తీర్థ విధులు, వార్షిక ఉపనయనాలు, ఉపాకర్మలు జరిపిస్తున్న తొలి వైఖానస సేవా సంస్థ ఇది. ఈ నాటి వరకు 92 మందికి ఉపనయనములు, 120 మంది ఉపాకర్మలు చేయించి అందరి ప్రశంసలందుకున్నది.

❁ ఆహ్వానించిన వారి బరువుబాధ్యతలను భుజస్కంధాలపై వేసుకుని సేవలందిస్తూ, అర్థించినవారి అవసరాన్ని, ఆపదలను గుర్తించి తగుసహాయ సహకారాలం దించుటయే తన బాధ్యతగా ఎంచుకుని నడుస్తున్నదీ సంస్థ.

❁ 1996 నవంబర్‌లో వచ్చిన పెనుతుపాన్ కోనసీమ ప్రాంతీయుల జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసిన సంగతి మీకు తెలుసు. ఎన్నో వైఖానస కుటుంబాలు నిలువ నీడ లేకుండా హృదయ విదారకంగా, నిస్సహాయస్థితిలో ఉండిపోయాయి. అటువంటి పరిస్థితులలో సాటి శాఖీయుల నుండి మరియు ఇతరుల నుండి విరాళములు వసూలు చేసి, రాష్ట్రంలోని మరికొన్ని వైఖానస సంస్థలతో కలసి ఆయా గ్రామాలకు వెళ్ళి, మనోధైర్యాన్ని చెప్పి, వస్తు రూపేణ, డబ్బు రూపేణ సహాయం అందించినది ఈ సంస్థ.

❋ వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రతి ఏడాది క్రమం తప్పక అందిస్తున్నది. ఇప్పటికి సుమారు 126 మంది వైఖానస యువతీయువకులు ఈ బహుమతులు అందుకున్నారు.

❋ మన రాష్ట్రంలోని అన్ని అర్చక సంఘాలను ఒకే వేదిక మీదరకు తీసుకు వచ్చి అందరి ఆమోదంతో "అర్చక సంక్షేమ సంఘము'ను ఏర్పాటు చేసిన ఘనత వైఖానస యూత్ ఫోరానిదే. ఇందులో అధిక శ్రమ చేసిన భాగ్యనగర్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రాంబాబును, ఇతర కార్యవర్గ సభ్యులను అభినందించుచున్నాము.

❋ వైఖానసులలో అత్యధిక శాతం జీవనోపాధి అర్చకత్వం. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా వంశపారంపర్య హక్కు రద్దు కావడంతో, కొత్త నియమనిబంధనలకు, జీతభత్యముల నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచిన కమిటిలో ఈ సంస్థ ప్రతి నిధులు అర్చకులకు న్యాయం చేకూర్చడానికి తమ వంతు కృషి జరుపుచున్నారు.

❋ ఈ సంస్థ శాఖా పరమైన విస్తరణ కార్యక్రమములో 1) హైదరాబాద్‌లో భాగ్యనగర్ శాఖ, 2) గుంటూరు జిల్లాలో తెనాలి శాఖ, 3) ఖమ్మం జిల్లా శాఖ, 4) ఏలూరు శాఖ ఇంతవరకు అధికారికంగా ఏర్పడినవి. వీటి నిర్వాహక సభ్యులు ఉత్సాహంతో దీక్షగా ఎన్నో ఉపయుక్తమైన పనులు చేయుచున్నారు. వాటిపనితీరుగురించి సవిస్తరంగా ముందు ముందు తెలుపగలము. మరిన్నిశాఖల ఏర్పాటుకు కృషి జరుగుచున్నది. ఆయా ప్రాంతాలలోని వైఖానస యువతీ యువకులు శ్రద్ధ వహించిన ఎడల మరిన్ని శాఖలలో ఈ యూత్ ఫోరం శోభించగలదు.

❋ ఎన్నో సంవత్సరాల నిరీక్షణ అనంతరం, రాబోయే డిశంబర్ నెలలో దేవాదాయ శాఖవారు అర్చక పరీక్షలు నిర్వహిస్తున్నారు. వాటికి వైఖానస యువతీ యువకులనేకులు హజరు కాబోవుచున్నారు. అట్టివారికి ఈ సంస్థ ఒక రోజు కోచింగ్ క్లాసులు నిర్వహిస్తున్నది. ఇంతవరకు విజయవాడ, గుంటూరు, తణుకు, ఏలూరు, ఖమ్మం, తెనాలి పట్టణాలలో ఏర్పాటు చేసిన ఈ అర్చక పరీక్షల కోచింగ్ క్యాంపులందు సుమారు 272 + 150 = 422 మంది విద్యార్థులు పాల్గొని ఎన్నో విషయాలు తెలుసుకున్నారు. వారందరూ మేము రూపొందించిన నియమావళి ప్రకారం శ్రద్ధగా చదివి, పరీక్షలందు అత్యుత్తమ మార్కులతో కృతార్థులు కాగలరని మా ఆకాంక్ష. నవంబర్ నెలాఖారు వరకు అభ్యర్థుల అభ్యర్థనపై అవకాశాన్ని బట్టి ముఖ్య కూడలి / కేంద్రములలో ఈ క్లాసులు నిర్వహించగలము. వివరములకు స్థానిక యూత్ ఫోరం కార్యకర్తలను గాని, ప్రధాన కార్యదర్శివారిని గాని సంప్రదించవలెను. ఈ కోచింగ్ క్లాసుల నిర్వహణలో మాకు సహాయ సహకారాలు అందించిన ప్రముఖులు వీరు :

1) నైమిశారణ్యమున శ్రీ వికనస స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కర్తలలో ముఖ్యులు, సహస్రాధిక ప్రతిష్ఠాపనాచార్యులు అయిన శ్రీమాన్ పరాశరం పట్టాభి రామాచార్యులు, విజయవాడ.

2) వీరి సోదరులు శ్రీమాన్ P.వెంకట రమణాచార్యులు M.A., (Ph.D)

3) శ్రీమాన్ వేదాంతం శేషాచార్యులు, మాచవరం, విజయవాడ.

4) శ్రీమాన్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి M.A., Ph.D., విజయవాడ.

వీరందరికి మా కృతజ్ఞతలు

అర్చక పరీక్షలకు కోచింగ్ విషయంలో, యూత్ ఫోరం, తెనాలి శాఖ వారు వినూతన శైలిలో నిర్వహిస్తున్న తీరు బహుధా ప్రశంసనీయం.

❋ ఈ సంస్థ ద్వితీయ వార్షికోత్సవం ది. 29-1-95న గుంటూరు పట్టణములో ఫర్టిలైజర్ డీలర్స్ కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగినది. గుంటూరులోని శాఖీయులేకాక,జిల్లాలోని వివిధ ప్రాంతపు సోదరీ సోదరులు ఈ విజయానికి కారకులు. వారి నందరిని సమన్వయ పరిచిన ఆహ్వాన సంఘ సభ్యులకు, విశేష కృషి సల్పిన శ్రీమాన్ దీవి రామమూర్తి, శ్రీమాన్ డా॥ దీవి హరి ప్రసాద్, శ్రీమాన్ బృందావనం రాధాకృష్ణమూర్తి, శ్రీమాన్ దీవి నరసింహ దీక్షిత్, శ్రీమాన్ P.V. నాథ్, శ్రీమాన్ పరాశరం రాజగోపాల్ గార్లకు ప్రత్యేక అభినందనలు.

❋ తృతీయ వార్షి కోత్సవం విజయవాడ వేంకటేశ్వరపురంలోగల శ్రీ వేకంటేశ్వర స్వామివారి ఆలయ కళ్యాణ మండపం నందు జరిగినది. వైయ్యాకరణ పంచానన, రాష్ట్రపతి పురస్కార గ్రహీత, పండిత శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టా చార్యుల వారి శత జయంతి ఉత్సవపు వేదికపై ఈ వార్షికోత్సవసభ కూడా జరుపుకొనడం ఒక అదృష్టం. అందులకు అవకాశ మిచ్చిన తిరుమలలోని S.V.D.S.V. సభ కార్యదర్శి శ్రీమాన్ దీవి విఖనసాచార్యులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాము.

❋ ఇక చతుర్థ వార్షి కోత్సవ వేడుక ది. 23.2.97న, మచిలీపట్టణం నందు శ్రీమద్విఖనశ్రమములో జరిగినది. శ్రీమహా వైఖానస మహామండలి వారి సౌజన్యంతో యూత్ ఫోరం, కృష్ణా జిల్లా శాఖ మరియు మచిలీ పట్టణం శాఖా నిర్వాహక సభ్యుల సహాయ సహకారాలతో ఈ వేడుక విజయవంతంగా జరిగింది. స్థానిక మరియు ఆ ప్రాంతపు వైఖానస శాఖీయులందించిన సహకారం శ్లాఘనీయం. ముఖ్యంగా ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీమాన్ Dr. బృందావనం కేశవ కృష్ణ M.S. మరియు కార్యదర్శి శ్రీమాన్ N.A.L.N మూర్తిగారి కృషిని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ వారందరికి మా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాము.

❋ వైఖానస యువతీ యువకుల వివాహ సంబంధాల విషయంలో తన వంతు కృషి చేస్తున్నది ఈ సంస్థ. పూర్తి వివరాలు ముస్ముందు తెలుపగలము.

మీ కోసం ఇన్ని సేవలందిస్తున్న ఈ సంస్థలో జీవిత సభ్యత్వం కేవలం రూ.116/- లు మాత్రమే ! నేడే మీ కుటుంబంలో అందరిని యూత్‌ఫోరం సభ్యులుగా చేర్పించి సంఘటిత శక్తికి మీవంతు చేయూత నివ్వండి. ఒక్కరి కోసం అందరం, అందరి కోసం ఒక్కరుగా నిలిచి అభివృద్ధి పథంలో పయనిద్దాం రండి !

'వర్ధిల్లాలి వైఖానసం' !

తెనాలి శాఖ సమాచారం

వైఖానస యూత్ ఫోరం తెనాలి శాఖచే ది. 15-6-97వ తేదీన తెనాలి గంగానమ్మ పేటలోగల శ్రీవేణు గోపాల స్వామి వారి దేవస్థానంలో అర్చక పరీక్షలకు వైఖానస ఆగమంలో శిక్షణా తరగతులు ప్రారంభించబడినవి. ఆ సభకు తెనాలి శాఖ గౌరవాధ్యక్షులు శ్రీ మేడూరి పాండురంగా చార్యులుగారు అధ్యక్షత వహించారు. ఆనాటి సభలో మన సంఘ ప్రముఖులు అనేక మంది పాల్గొని వారి వారి సందేశాలను, ఆశీస్సులను అందచేశారు. నాటి సభలో పాల్గొన్న ప్రముఖులలో మన యూత్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి శ్రీ అగ్ని హోత్రం చక్రధరా చార్యులు గారు, తమిరిశ రామాచార్యులు గారు, తెనాలి, దీవి రామకృష్ణమాచార్యులు గారు, తెనాలి, డా॥ రత్నాకరం శ్రీనివాసాచార్యులు గారు, తెనాలి, అగ్నిహోత్రం రంగాచార్యులు గారు, విజయవాడ, నారాయణం శ్రీనివాసా చార్యులు గారు, తెనాలి, శ్రీరామచంద్ర భట్టా చార్యులు గారు, మంగళగిరి మున్నగు ప్రముఖులు పాల్గొని వారి యొక్క దివ్య సందేశాలను నేటి సమాజంలో పరీక్షల యొక్క ఆవశ్యకత, వాటి విలువలను గూర్చి ప్రసంగించారు. తొలుత నల్లూరు సోదరులు ప్రార్థన చేయగా ఫోరం తెనాలి శాఖ గౌరవాధ్యక్షులు పాండురంగా చార్యులుగారు దీప ప్రజ్వలనం చేశారు. ఫోరం తెనాలి శాఖధ్యక్షులు డా॥ నారాయణం వేణుగోపాల్ స్వాగత వచనాలు పలుకగా పరాశరం పట్టాభిరామాచార్యులు, విజయవాడ వారు మొదటి తరగతిని ప్రారంభించారు. తెనాలి శాఖ కార్యదర్శి డా॥ అగ్నిహోత్రం ధన్వంతరి వందన సమర్పణ గావించారు. అప్పటి నుండి తెనాలి శాఖ ప్రతి ఆదివారం ఉదయం 11-00 గం. నుండి సాయంత్రం 4.30 గం. వరకు ఎంతో ఉత్సాహంతో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతివారం క్లాసుల యందు డా॥ వేదాంతం విష్ణుభట్టాచార్యులుగారు, తిరపతి, దీవి హనుమంతా చార్యులు గారు, కొలకలూరు, దీవి ఫణిసాచార్యులు గారు కొలకలూరు, రొంపిచర్ల శ్రీనివాసా చార్యులు గారు, రెడ్డిపాలెం వారలుక్రమం తప్పకుండా తరగతులను ఎంతో ఉత్సాహంతో నిర్వహిస్తూ విద్యార్థులకు వ్రాత ప్రతులను కూడా అందిస్తున్నారు. దాదాపు 150 మంది విద్యార్థులు హాజరౌతున్నారు. ఈ శిక్షణా తరగతుల ముగింపు సభను ది. 2-11-97 మధ్యాహ్నం తెనాలిలో నిర్వహిస్తున్నట్లు, అందుకు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు దీనితో పాటు డా॥ వేదాంతం విష్ణుభట్టాచార్యులుగారు తెనిగించిన "వైఖానస కల్ప సూత్రం" గ్రంథ ఆవిష్కరణను కూడా నిర్వహిస్తున్నట్లు ఆ సభలో వైఖానస లోకం యావత్తూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగాను కార్యదర్శి డా॥ అగ్నిహోత్రం ధన్వంతరి ఆహ్వానిస్తున్నారు.

అర్చక పరీక్షలకు హాజరు కాబోవుచున్న అభ్యర్థులకు కొన్ని సూచనలు

1. దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారి అధికారిక ప్రకటన 22-9-97న ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ది. 2-10-97న ఈనాడు దినపత్రిక నందు ప్రచురితమైనది.
2. దానిని ఒకటి / రెండుసార్లు చదివి ముఖ్యమైన విషయముల క్రింద అండర్‌లైన్ చేసుకొనవలెను.
3. సంప్రదాయ పద్ధతిలో వేషధారణ కల్గియున్న ఫోటోలు మాత్రమే అనుమతిస్తున్నారు. అందుచేత పాత ఫోటోలు వాడకండి. ఫోటోలను జిగురుతో అతికించండి. పిన్ చేయవద్దు.
4. అప్లికేషన్ సంబంధిత జిల్లా అసిస్టెంట్ కమీషనర్ గారి ఆఫీసు నుండి తగిన రుసుము చెల్లించి పొందండి.
5. పరీక్ష ఫీజును బాంక్ డి.డి. లేదా పోస్టల్ ఆర్డర్ రూపంలోనే అనుమతిస్తారు. పోస్టల్ ఆర్డర్‌పై వివరములు జాగ్రత్తగా పూరించవలెను.
6. అప్లికేషను పొందిన తరువాత పూర్తి చేయకుండా, దానిని ఫోటోస్టాట్ కాపీ తీయించుకోవలెను. వారిచ్చిన అప్లికేషనుతో పాటు తెల్ల కాగితంపై ఆ వివరములు వ్రాసి జత చేయమని వారు కోరారు. దానికి బదులుగా పూర్తి చేసిన ఫోటోస్టాట్ ప్రతిని కూడా జతపరచినచో మీకు కొంత శ్రమ తగ్గుతుంది.
7. సెంటర్ ఎంపిక విషయములో మీకు అనుకూలమయిన దానిని ఎన్నుకోండి.
8. రు. 2-00 స్టాంపులంటించిన సొంత చిరునామా గల 5' × 10' పెద్ద సైజు కవర్‌ను తప్పనిసరిగా జతపరచండి.
9. పూర్తి చేసిన అప్లికేషన్‌ను పలుమార్లు పరిశీలించుకుని, మీకు అందుబాటులో ఉన్న విద్యాధికులకు ఒకసారి చూపించి రిజిస్టర్డ్ పోస్ట్‌లో ఈ క్రింది అడ్రస్‌నకు 31-10-97 లోపుగా (వారం ముందుగానే) అందునట్లు పంపండి.

కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్

★ ★ ★

ది. 14-7-97, ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు, విజయవాడ, లబ్బీపేట, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయపు కళ్యాణ మండపములో వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారి రాష్ట్ర కార్యవర్గ సమావేశము జరిగినది. అందు ఆమోదింపబడిన తీర్మానములలో ముఖ్యమైనవి.

1. ఇప్పటివరకు ఏర్పడిన భాగ్యనగర్, తెనాలి, ఏలూరు, ఖమ్మం యూత్ ఫోరం శాఖలను ఆమోదించి, ఆ శాఖల నుంచి వచ్చిన సభ్యులను సభకు పరిచయం చేయడమైనది. మిగిలిన ప్రాంతముల నుండి వచ్చిన కార్యకర్తలను ఆయా చోట్ల

సాధ్యమైనంత త్వరలో శాఖల ఏర్పాటుకు కృషి చేయవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

2. శాఖల పని తీరుకు ప్రణాళిక నిర్దేశించుటలో ఈ క్రింది అంశములను ఆమోదిస్తూ తీర్మానించడమైనది.

ఎ) ఒక్కొక్క సభ్యుని నుండి జీవిత సభ్యత్వం రు. 116/- లు వసూలు చేసి, రు. 16/- లను ప్రాథమిక ఖర్చుల కొరకు మినహాయించుకొనవలెను. మిగిలిన రు. 100/- లను ఏదైనా షెడ్యూల్డ్ బాంక్‌లో ఫిక్సెడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వార్షిక వడ్డీలో 60 శాతం శాఖా నిర్వహణకి వినియోగిస్తూ, మిగిలిన 40 శాతంను ప్రధాన కార్యాలయమునకు పంపవలెను.

బి) ఆదాయపు వనరుల కనుగుణంగా ప్రతి శాఖ బడ్జెట్ తయారు చేసుకోవలెను.

సి) సంవత్సర ఆదాయ - ఖర్చులను, రాష్ట్ర కార్యాలయం ద్వారా ప్రతి శాఖ ఆడిటింగ్ చేయించుకోవలెను.

డి) రాష్ట్ర వ్యాప్తంగా శాఖీయులకు ఉపకరించే సేవా కార్యక్రమాలు భాగ్యనగర్ శాఖ చేయుటకు అవకాశమున్నందున, అట్టి పనులకు అయ్యే ఖర్చును మాతృసంస్థ తన బడ్జెట్ ననుసరించి భరించుటకు ప్రయత్నించుట.

ఇ) ప్రాంతీయ శాఖలు లెటర్ హెడ్స్ తయారు చేయునపుడు వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్, విజయవాడ (రిజిస్టర్ నెం. 25/93) అని వ్రాసి తరువాత .... శాఖ అని ముద్రించుకోవలెను. వివాదాస్పదమైన ఉత్తర ప్రత్యుత్తరములు చేయరాదు.

ఎఫ్) ప్రాంతీయ శాఖల వారి వార్తలను ప్రచురణార్థం నేరుగా ఏ పత్రికలకు పంపరాదు. ప్రధాన కార్యదర్శి ద్వారానే అట్టి పని జరుగవలెను. వివాదాస్పద ప్రకటనలు, వ్యక్తిగత విమర్శలు, విధానపరమైన నిర్ణయములకు భిన్నమైన అభిప్రాయములు బహిరంగముగా వెలువరించరాదు.

జి) భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సంస్థ యొక్క నియమావళి (బైలాస్) నందు చేర్పులు మార్పులు అవసరమనిపించినచో, అనుభవజ్ఞుల అభిప్రాయములు తీసుకుని, చర్చించి సరికొత్త ప్రతిని తయారుచేసి రాబోయే వార్షికోత్సవ సమయాన సర్వసభ్యుల ఆమోదం పొందవచ్చును.

3) ఈ క్రింది వారిని సంస్థకు ఆడిటర్‌గాను, న్యాయసలహాదారులుగాను నియమించడమైనది.

ఆడిటర్ : శ్రీమాన్ మాల్యవంతం శ్రీనివాస్
దిల్‌కుష్ నగర్, హైదరాబాద్

న్యాయసలహాదారులు :

1) ఎ. భారతీలక్ష్మి, హైదరాబాద్

2) ఎ. గీతాకుమారి, హైదరాబాద్

3) శ్రీమాన్ వి. శ్రీనివాస్, రాజమండ్రి

4) శ్రీమాన్ ఆర్.వై.యల్. నర్సింహాచార్యులు, ఖమ్మం

4. అర్చక సమస్యలకు సంబంధించిన విషయంలో శాఖీయులు కొరకు తగుసమాచారం సేకరించుట మరియు వారి సాధక బాధకాలు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ వారి దృష్టికి తీసుకుని వచ్చుట, ఇటువంటి సేవల కొరు భాగ్యనగర్ శాఖ కార్యదర్శి శ్రీమాన్ పి. రాంబాబుగారిని రాష్ట్ర కన్వీనర్‌గా నియమించడమైనది. కనుక అవసరం ఉన్నవారు వారితో సంప్రదించవచ్చును. చిరునామా : శ్రీమాన్ పి. రాంబాబు, ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి., ప్లాట్ నెం. 13, నయా క్రాంతి నగర్, డా॥ ఎ.ఎస్.రావు. నగర్ దగ్గర, హైదరాబాద్ - 62

5. శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ, తిరుమల వారిచే నడుపబడుచున్న "శ్రీ వైఖానస పత్రిక"కు యూత్ ఫోరం సభ్యులు అందరూ చందాదారులుగా చేర్పించే ఏర్పాపు చేయుట.

6.ఎ) యూత్ ఫోరం కార్యక్రమాలుబాగా విస్తరిస్తున్నందున వాటి వార్తలను ప్రతి శాఖీయునకు తెలియచేయు ఉద్దేశ్యంతో మూడు నెలలకొకసారి న్యూస్ బులిటెన్ తయారుచేయుట.

బి) ఇందులకు అయ్యే ఖర్చును ప్రకటనల ద్వారా సేకరించుటకు, ప్రయత్నించుట

సి) ప్రతి సభ్యుని నుండి ఇందునిమిత్తం సంవత్సరానికి రు. 30/-లు చందా వసూలు చేయుట.

డి) శ్రీ వైఖానస పత్రిక సంపాదకులు శ్రీమాన్ దీవి విఖనసాచార్యులు వారితో సంప్రదించి వారి పత్రికతో ఒక అనుబంధంగా ఈ "యూత్ ఫోరం న్యూస్' ను పంపమని కోరుటకు సంస్థ ప్రెశిడెంట్ మరియు కార్యదర్శులకు అనుమతి ఇవ్వడమైనది.

7. ఈ రోజున రాష్ట్ర కార్యవర్గ సమావేశమునకు ఆతిథ్య మిచ్చిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చక బృందానికి కృతజ్ఞతలు తెలియచేయడమైనది.

8. ప్రాతినిధ్యం లేని జిల్లాల నుంచి అర్హత, ఆసక్తి గల సభ్యులను నామినేట్ చేయుటకు ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులకు అధికారం ఇవ్వడమైనది.

రాష్ట్ర కార్యవర్గము

1.	**శ్రీ డాక్టర్ దీవి శ్రీనివాసకృష్ణ**	వణుకూరు (అధ్యక్షులు)
2.	**శ్రీ అగ్నిహోత్రం చక్రధరాచార్యులు**	విజయవాడ (ప్రధాన కార్యదర్శి)
3.	**శ్రీ సుదర్శనం సాయిఫణిరాజ్**	విజయవాడ (కోశాధికారి)
4.	శ్రీ చక్రవర్తుల సుబ్బారావు	(విజయవాడ) (సంయుక్త కార్యదర్శి)
5.	శ్రీ ముత్తేవి శరత్‌కుమార్	మచిలీపట్నం (ఉపాధ్యక్షులు)
6.	శ్రీ దీవి జ్వాలానంద్	వణుకూరు (ఉపాధ్యక్షులు)
7.	శ్రీ డా॥ పెద్దింటి రఘు	హైదరాబాద్
8.	శ్రీ డా॥ నారాయణంశ్రీకాంత్	త్రోవగుంట (ప్రకాశంజిల్లా)
9.	శ్రీ డా॥ శ్రీకుమార్ పెరుమాళ్ళు	కాకినాడ (తూ॥గో॥జిల్లా)
10.	శ్రీ డా॥ బృందావనం రంగనాధ్	గూడవల్లి (గుం॥ జిల్లా)
11.	శ్రీ డా॥ దీవి రాధాకృష్ణచిన్మయ	ఉయ్యూరు (కృష్ణాజిల్లా)
12.	శ్రీ పెదపూడి నారాయణరావు	పెదపాడు (ప॥గో॥జిల్లా)
13.	శ్రీ వేదాన్తం రాము	ఏలూరు (ప॥ గో॥ జిల్లా)
14.	శ్రీ డా॥ శ్రీ భాష్యం శ్రీనివాసాచార్యులు	జంగంగూడెం (కృష్ణాజిల్లా)
15.	శ్రీ దీవి జానకిరామాచార్యులు	విజయవాడ

సభ్యులు

1.	శ్రీ పెద్దింటి శేషాచార్యులు	హైదరాబాద్
2.	శ్రీ పెద్దింటి రాంబాబు	హైదరాబాద్
3.	శ్రీ రొంపిచర్ల శేషసాయి	హైదరాబాద్
4.	శ్రీ సుదర్శనం సత్యసాయి	హైదరాబాద్
5.	శ్రీ పి. చలమాచార్యులు	హైదరాబాద్
6.	శ్రీ దీవి శ్రీనివాసదీక్షితులు	తిరుమల
7.	శ్రీ గంజాం ప్రభాకరాచార్యులు	తిరుమల
8.	శ్రీ డా॥ దీవి నరసింహదీక్షిత్	గుంటూరు
9.	శ్రీ వేదాన్తం వేణుగోపాలాచార్యులు	గుంటూరు
10.	శ్రీ అగ్నిహోత్రం ధన్వంతరి	తెనాలి (గుం॥ జిల్లా)
11.	శ్రీ రొంపిచర్ల విజయసారథి	రేపల్లె (గుం॥ జిల్లా)
12.	శ్రీ నారాయణం రంగనాధ్	ఉల్లిపాలెం (గుం॥ జిల్లా)
13.	శ్రీ ఎ.వి. నరసింహాచార్యులు	కదిరి (అనంతపురం జిల్లా)
14.	శ్రీ జి. రమేష్‌బాబు	కరీంనగర్
15.	శ్రీ పి. శేషసాయి	యర్రకుంట్ల (కడప జిల్లా)
16.	శ్రీ బృందావనం దేశికాచార్యులు	విశాఖపట్నం
17.	శ్రీ పి. రామకృష్ణ	విశాఖపట్నం
18.	శ్రీమతి దీవి ఝాన్సీరాణి	అవనిగడ్డ (కృష్ణాజిల్లా)
19.	శ్రీ నరహరి నరసింహాచార్యులు	ఖమ్మం
20.	శ్రీ ఆర్.వై.ఎల్. నరసింహాచార్యులు	వల్లభి ఖమ్మం
21.	శ్రీ అలహరి రఘునాధాచార్యులు	స్వర్ణ (ప్రకాశం జిల్లా)
22.	శ్రీ నారాయణం శేషకుమార్	ఒంగోలు (ప్రకాశం జిల్లా)
23.	శ్రీ ఎన్. వాసుదేవాచార్యులు	అంగర (తూ॥గో॥ జిల్లా)

24.	శ్రీ పి. రాంబాబు	వెలిచేరు (తూ॥గో॥ జిల్లా)
25.	శ్రీ ఎన్. జనార్దనాచార్యులు	వాడపర్రు (తూ॥గో॥ జిల్లా)
26.	శ్రీ సుదర్శనం శ్రీమన్నారాయణ	తాటిపాక (తూ॥గో॥ జిల్లా)
27.	శ్రీ ఖండవల్లి వెంకటాచార్యులు	పి. మల్లవరం (తూ॥గో॥ జిల్లా)
28.	శ్రీ వి.వి.ఆర్ నరసింహాచార్యులు	తుని (తూ॥గో॥ జిల్లా)
29.	శ్రీ బిక్కవోలు రమణమూర్తి	తుని (తూ॥గో॥ జిల్లా)
30.	శ్రీ సుదర్శనం పల్లమాచార్యులు	మామిడికుదురు (తూ॥గో॥ జిల్లా)
31.	శ్రీ వాడవల్లి శ్రీనివాస్	రాజమండ్రి (తూ॥గో॥ జిల్లా)
32.	శ్రీ డా॥ వై.వి.ఎస్. రామకృష్ణ	మునిపల్లి (నిడదవోలు) (ప॥గో॥ జిల్లా)
33.	శ్రీ ఖండవల్లి కేశవాచార్యులు	భీమవరం (ప॥గో॥ జిల్లా)
34.	శ్రీ పి. రామకృష్ణ	గోదావరి ఖని
35.	శ్రీ వి.వి. రమణ	గోదావరిఖని

వనసమారాధన

నిర్వహణ : వైఖానస యూత్ ఫోరం - కృష్ణాజిల్లా

కృష్ణాజిల్లా, ఆగిరిపల్లిలో, దేవాలయములో ది. 9-11-97వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ శోభనాద్రి లక్ష్మీనరసింహస్వామివారికి పూజా కార్యక్రమముతో వనసమారాధన ప్రారంభమగును. దేవాలయము దగ్గరలోని మామిడితోటలో సమారాధన కార్యక్రమము జరుగును. వైఖానసులందరు పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. మనిషి 1కి రు. 10 లు చొప్పున ది. 30-10-97 లోగా చెల్లించి ఎంతమంది వచ్చుచున్నది తెలియజేయవలెను.

ప్రకటన - అర్చక పరీక్షలకు శిక్షణ

అర్చక పరీక్షలకు హాజరగు విద్యార్థులకు శిక్షణ యిచ్చుటకు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం, చందానగర్ నందు 8-11-97 (ఒక్కరోజు) మధ్యాహ్నం 2 గం॥ వరకు నుండి సా॥ 5 గం॥ వరకు భాగ్యనగరశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినది. విద్యార్థులకు మోడల్ ప్రశ్నాపత్రములు, సిలబస్ ఇవ్వబడును. కావున ఈ సదవకాశము భాగ్యనగర్ శాఖవారు వినియోగించుకొనగలరు.

వివరములకు ఫోన్ నెం. 3025039, 4652091. ఇట్లు

పెద్దింటి రాంబాబు, భాగ్యనగర్ కార్యదర్శి

ఆహ్వానము

ది. 9-11-97 ఆదివారము హైదరాబాద్ చందానగర్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు లక్ష తులసీ పూజ, భాగ్యనగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుటకు పెద్దలు నిశ్చయించినారు. కావున భక్తులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని పై కార్యక్రమము జయప్రదం చేయగలరని ప్రార్థిస్తున్నాము.

కార్యక్రమ వివరములు :

ఉ. 7-30 ని.లకు - సంకల్పము, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, చతుర్దశ కుశారాధన
ఉ. 9-00 గం.లకు - పంచామృతస్నపన ఉ. 10-00 అలంకార దర్శన
ఉ. 10-30 గం.లకు - లక్ష తులసీ పూజా కార్యక్రమము
మ. 12-30 గం.లకు - క్షీర తర్పణము, పాయసహోమము, పూర్ణాహుతి

గమనిక : అర్చనా విధానములో పాల్గొను వారు సంప్రదాయ రీతిలో దుస్తులు ధరించవలెను.

వైఖానస యూత్ ఫోరం

భాగ్యనగర్ శాఖ - ప్రథమ వార్షికోత్సవ సమీక్ష

డాక్టర్ పెద్దింటి రఘు M.D. (Ayur)

ది. 27-7-97 ఆదివారం హైదరాబాద్ లోని బాలానగర్ H.A.L. కమ్యూనిటీ హాలునందు శ్రీలక్ష్మీ నృసింహ యజ్ఞము ఉదయం 7-15 ని॥లకు శ్రీమాన్ అగ్నిహోత్రం నరసింహాచార్యులుగారు అగ్నిహోత్రం అనంతాచార్యులుగారి దంపతులతో చందానగర్ సుదర్శనం శాయి యాజ్ఞికదీక్షతో ఈ కార్యక్రమము జరిగినది. హైదరాబాద్‌లో వివిధ ప్రాంతాల వైఖానసులు సుమారు 500 మంది ఈ కార్యక్రమముకు హాజరై యజ్ఞమును తిలకించి తీర్థప్రసాదములు తీసుకొనినారు. వైఖానస మహిళలు విష్ణు, సహస్రనామ పారాయణము, తులసీ పూజలు సామూహికముగా చేయుట వలన ఈ కార్యక్రమములు వచ్చిన వారిని విశేషముగా ఆకర్షించినవి.

మధ్యాహ్నం 11 గం॥లకు డా॥ పెదపూడి పట్టాభి రామాచార్యులుగారి వేదిక మీద ప్రథమ వార్షికోత్సవ సభ శ్రీమాన్ ఎ. హనుమంతరావుగారి శంఖారావంతో ప్రారంభమైనది. ఈ వేదికకు స్వాగత వచనములు పలికిన భాగ్యము నాకు కలిగినందులకు నేను చాలా సంతోషించుచున్నాను. డాక్టర్ పట్టాభిరామాచార్యులుగారు సమాజమునకు చేసిన సేవలను స్మరించిన అనంతరము ఆనాటి ప్రముఖులందరిని సభకు పరిచయము చేసి వేదిక మీదకు ఆహ్వానించినాను. అధ్యక్షత వహించిన పెద్దింటి శేషాచార్యులుగారు గడిచిన కాలములో భాగ్యనగర్ శాఖ చేసిన కార్యక్రమములను విశదీకరించినారు. నాటి ముఖ్య అతిథి ఎమ్.వి. సౌందర్యరాజన్‌గారు 6లక్షలు అర్చక కుటుంబము వార్కి పెను శాపముగా మారిన నూతన దేవాలయ చట్టాన్ని తరిమికొట్టాలని యువతకు పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా వచ్చిన డా॥పి. శీతారామభార్గవగారు సంక్షేమ కార్యక్రమాల అమలులో యూత్ ఫోరం ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఆ సందర్భములో ఇద్దరు బాలికలకు 10 సం॥లకు F.D. చేసిన వనితా వికాస పత్రాలని, ఒక అంథురాలికి Public Telephone నిర్మాణార్థము యూత్ ఫోరం తరపున బహూకరించారు. ఇంకా శ్రీ కె.వి.ఎస్.ఆర్.ఎన్. ఆచార్యులుగారు. శ్రీ అల్లవరపు సూర్యనారాయణశాస్త్రిగారు, శ్రీ భాష్యం మోహనాచార్యులుగారు, రొంపిచర్ల కృష్ణభార్గవ, శ్రీ బృందావనం వేదాద్రి, శ్రీ ఎస్. పార్థసారథిగారు ప్రసంగిస్తూ సమాజ సేవలో యూత్ ఫోరం తీసుకోవలసిన చర్యలు గురించి తెలియచేశారు. కాకతీయ సిమెంట్ అధినేత శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు ఈ సమావేశం దిగ్విజయం కావాలని ఆకాంక్షిస్తూ వారి శుభాకాంక్షలను ప్రత్యేకముగా పంపినారు.

ద్వితీయ వేదిక శ్రీమాన్ రొంపిచర్ల భట్టర్ కోదండ రామాచార్యులువారి వేదిక నందు రాష్ట్ర యూత్ ఫోరమ్ అధ్యక్షులు డా॥ దీవి శ్రీనివాసకృష్ణ మాట్లాడుతూ యూత్ ఫోరమునకు త్వరలో పూర్తి రాష్ట్ర స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలియచేస్తూ భాగ్యనగర్‌లో కార్యాలయము ఏర్పాటుకు వ్యక్తిగతంగా రూ. 5000/- (ఐదు వేల రూపాయలు) ప్రకటించినారు. ముఖ్య అతిథి డా॥ దీవి కోదండ రామాచార్యులుగారు మాట్లాడుతూ తమ కాలములో ప్రారంభమైన ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళవలసిన బాధ్యత యువతేదేనని ప్రబోధించారు. శ్రీమాన్ ఆర్. భరతాచార్యులుగారు, డా॥ ఆర్. యస్. దీక్షితులుగారు, డా॥ జి. కృష్ణప్రసాద్‌గారు మాట్లాడుతూ యూత్ ఫోరం కార్యకర్తలు అపర విక్రమార్కులు అని

వీరి ద్వారా సమాజము అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆశించినారు. మహిళా విభాగం కన్వీనర్ కుమారి ఎ. గీతాకుమారి, అడ్వకేట్, మాట్లాడుతూ నేటి సామాజిక సమస్యలపై మహిళలకు చైతన్యవంతమైన అవగాహన అవసరము అన్నారు. భాగ్యనగర్ కార్యదర్శి పి. రాంబాబుగారు మాట్లాడుతూ అర్చక సమస్యలపైననూ, సంక్షేమ పథకాల అమలులోను వైదిక విషయాలలోను అందరి సహకారాన్ని అభ్యర్థించినారు. కోశాధికారి శ్రీ ఆర్. బి. శేషసాయిగారు సంస్థ పేరు మీద ఇంతవరకు 10,000 F.D.R. వేసినట్లు వేసిన F.D.R. పత్రమును చూపించినారు. విద్యార్థులకు బహుమతులు, ప్రత్యేక ఆహ్వానితులకు, కార్యకర్తలకు జ్ఞాపికలు అందచేసినారు. ఈ కార్యక్రమాన్ని కన్నులవిందుగా వీడియో ఉచితంగా చిత్రీకరించిన స్వశాఖీయులు శ్రీమాన్ ఎ. శ్రీకాంత్ ముక్తేశ్వరం తూ॥గో॥ జిల్లా ధన్యుడు. ఇటీవల పరమపదించిన యూత్ ఫోరం రూపశిల్పి శ్రీమాన్ అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులు గారు (విజయవాడ) గార్కి, చి॥ దీవి వరద శ్రీనివాస్ M.Tech (పెదపులిపర్రు) వారికి సంతాపం తెలియచేస్తూ 2 ని॥లు మౌనం పాటించినారు. పి.యస్ రమేష్ వందన సమర్పణ చేసినారు. భాగ్యనగరంలో ప్రథమ వార్షికోత్సవములో జయప్రదంగా జరిగాయి. మొక్కవోని దీక్షతో, నిస్వార్థ సేవాతత్పరతో సమాజ పురోభివృద్ధికై యువత సాగిస్తున్న ఈ మహోద్యమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళవలసిన భాద్యత వైఖానసులైన మన అందరిదీ.

- శ్రీ విఖనస మహరాజుకి జై

ఆగమ పరీక్షలు - నరసరావు పేట కేంద్రము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవాదాయశాఖ ఉత్తర్వులు, ది. 4-10-97 ననుసరించి డిసెంబరు 13, 14న నిర్వహిస్తున్న ఆగమ అర్చక పరీక్షలకు పరీక్షలు వ్రాయు వారి సౌకర్యార్థం గుంటూరుజిల్లా, నరసరావుపేట శ్రీ ఎన్.ఆర్.కె. ఓరియంటల్ హైస్కూల్ నందు కూడా జరపబడునని, ఇంతకు ముందు ఏర్పాటు చేసిన కేంద్రములకు ఇది అదనంగా ఏర్పాటు చేయబడునని తెలియచేసినారు.

సంఘసేవలో - వైద్య సేవలో వైఖానస యూత్ ఫోరం

ది. 30-6-93న హైదరాబాద్ విమల్ ఫార్మ్‌లో ఫిట్టర్‌గా పనిచేస్తున్న అంగర అనంత్‌సింగ్ 22 సం॥లు విధినిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు కుడిచేయి పోయినది. నేటి వరకూ ఎలాంటి సహాయం చేయకుండా ఉద్యోగం నుండి కూడా తొలగించినారు. కార్మిక భీమా వారు నెలకు రూ. 500/- పెన్షన్ ఇస్తున్నారు. ఈ విషయమైన యూత్ ఫోరం కంపెనీ యాజమాన్యంతో సంప్రదించగా నష్టపరిహారము చెల్లించుటకు విముఖత చూపినారు. ఈ కేసును కోర్టు ద్వారా పరిష్కరించుటకు మన న్యాయసలహాదారులైన అగ్నిహోత్రం భారతీలక్ష్మి అడ్వకేట్ గార్కి అప్పగించడమైనది.

పశ్చిమగోదావరి జిల్లా బ్రాహ్మణ గూడెం గ్రామ వాస్తవ్యులు శ్రీ పి. రామకృష్ణమాచార్యులు గారు అస్వస్థతో నిజామ్ ఆసుపత్రి హైదరాబాద్ నందు చేరగా ఆపరేషన్ అవసరం అని తేల్చి చెప్పినారు. శ్రీమాన్ అగ్నిహోత్రం నరసింహాచార్యులు చీఫ్ ఎడ్వైజయర్ వారి ఆధ్వర్యంలో వార్కి వైద్యసేవలు నిమిత్తం రూ. 1000/- ఆర్థిక సహాయం యూత్ ఫోరం భాగ్యనగర్ శాఖ తరుపున అందచేయడం జరిగినది.

శ్రీ వైఖానస కల్పసూత్రే - ధర్మసూత్రే - అష్టప్రశ్నే

ఏకాదశ ఖండః

(గత సంచిక తరువాయి)

100. నానావిధ సంచారము గలవారు, నానావిధ జ్ఞానములు, కుత్సిత మార్గములు అనుసరించువారు విసరగులు

101. పూర్వము ప్రజాపతి తన ఉపదేశమును దాచుటకై విసరగ పక్షమును సృష్టించెను.

102. దానిని చూచి మునులు కూడా మోహములో పడినారు

103. మనుష్యుల సంగతి చెప్పనేల ?

104. అహంకారయుతులైన విసరగ పశువులకు రాబోవు జన్మలలో ముక్తి కలుగవచ్చునేమోగాని ఈ జన్మమున లేదు.

105. కనుక విసరగ పక్షమును అనుష్ఠించరాదు.

106. కొంతమంది విసరగులు కాయక్లేశముల చేతను, కొందరు మన్త్ర జపముల చేతను, కొందరు వివిధ ధ్యానముల చేతను, కొందరు బీజాక్షర జపముచేతను, కొందరు వాయువును జయించుట చేతను, కొందరు పరమాత్మకు భిన్నమైన దానితో జీవాత్మను సంయోగము చేయుచూ ధ్యానించుచుందురు.

107. వారు పరమాత్మతో సంయోగమును కోరరు.

108. కొందరు హృదయములో నున్న పురుషుడే పరమాత్మ యందురు.

109. కొందరు ధ్యానమునకు మించినది లేదందురు.

110. చెప్పబడిన అనుష్ఠానమే యోగమని భావించి ముక్తి కోరుదురు.

111. పై చెప్పబడిన అహంకారయుక్తులైన విసరగ పశువులకు రాబోవు జన్మలందు ముక్తి కలుగవచ్చును కాని ఈ జన్మమందు లేదు.

112. ఈ కారణములచే ఈ జన్మమందు మోక్షము కోరువారు విసరక పద్ధతిని అవలంబించరాదు.

113. సగుణ బ్రహ్మ మందు బుద్ధి నుంచి తర్వాత నిర్గుణబ్రహ్మ నాశ్రయించి మోక్షము కొరకు ప్రతి క్షణము ప్రయత్నము చేయవలయునని తెలుసుకొనుము.

ఇతి శ్రీ వైఖానస కల్ప సూత్రే అష్టమః ప్రశ్న స్సమాప్తః

Regd. No. H/APM/12 October '97

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల

తాజా వార్తలు - విశేషాలు

తిరుమల తిరుపతి దేవస్థాన యాజమాన్యము వారు మరీచి, అత్రి, భృగు, కశ్యప మహర్షుల తిరు నక్షత్రములు ప్రతి సంవత్సరము దేవస్థానం వారి తరపున జరిపించుటకు అంగీకరించినారు. వారికి సభ వారి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమమునకు సహకరించిన శతావధాని, చతుర్గణిత అష్టావధాని శ్రీ మేడసాని మోహన్ గారికి సభవారి కృతజ్ఞతలు.

7 - 11 - 97 వ తేది తిరుమలలో టి. టి.డి. వారు శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభవారి సౌజన్యముతో అత్రి మహర్షి యొక్క తిరునక్షత్రమును జరుపనున్నారు. ఆ యా ప్రాంతములందు వైఖానసులు ఆ రోజున **అత్రిమహర్షి తిరునక్షత్రము** జరుపవలసిందిగా కోరుచున్నాము.

శక్రటరీ

S.V.D.S.V.సభ, తిరుమల

BOOK – POST

PRINTED BOOK

TO _____

_____

_____

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada - 520 002.